



# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 73 వెల : 4 బుధవారం 26 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



- లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
- బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

**హైదరాబాద్,ఫిబ్రవరి25:** ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశిం చటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు

వివరాలు 2లో



- ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తి
- ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..
- నేటి నుంచి రాకపోకలు

## పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

**/హైదరాబాద్,ఫిబ్రవరి25:** హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటి ంచారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడి యాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు

వివరాలు 2లో

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే
- హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్
- కాంగ్రెస్ అంటేనే కరువు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి25:** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు

వివరాలు 2లో



## 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోటాపోటీ నేతల రాకతో ముగిసిన ప్రచారం
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ం/నిజామాబాద్,ఫిబ్రవరి25:** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ

వివరాలు 2లో

## ఎన్నో ఏళ్ల కల... నెరవేరబోతున్న వేళ..

- మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు



**హైదరాబాద్,ఫిబ్రవరి25:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభు త్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్ కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ

వివరాలు 2లో



## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?
- చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?
- మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేదు : సీతక్క

**/హైదరాబాద్,ఫిబ్రవరి25:** మత రాజకీయాలు తప్ప బీజేపీకీ ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో

వివరాలు 2లో

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

- ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**/నల్లగొండ,ఫిబ్రవరి25:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ము ందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చా యి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభు త్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపా రు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తు



న్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తు న్నాయి.. ఇండియన్ ఆర్మీ,

వివరాలు 2లో

## ఫిరాయింపు ఎంఎల్‌ఎల కేసు

- మార్చి 4కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**/హైదరాబాద్,ఫిబ్రవరి25:** పార్టీ ఫిరా యించిన ఎంఎల్‌ఎల వ్యవహారంపై సుప్రీంకోర్టు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన తమ పది మంది ఎంఎల్‌ఎలను అనర్హులుగా ప్రకటించాలంటూ బిఆర్ఎస్ పార్టీ వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి విదితమే. ఈ పిటిష న్లపై విచారణ సందర్భంగా రీజనబుల్ టైం అంటే ఎంతో కచ్చితంగా చెప్పాలంటూ తెలంగాణ స్పీకర్‌ను కోరింది. ఫిరాయింపు ఎంఎల్‌ఎలపై చర్యల కోసం రీజనబుల్ టైం కోసం స్పీకర్ ఎదురు చేస్తున్నారని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకు ల్ రోహత్గి మరోసారి సుప్రీంకోర్టుకు వెల్లడిం చారు. అయితే సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదించింది. ఈ నేపథ్యంలో ఆ రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నిస్తూ విచారణ వాయిదా వేసింది.మార్చి 4వ తేదీన బిఆర్ఎస్ పిటిషన్లపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం మరోసారి విచారించనుంది. ఎంఎల్‌ఎలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా 10

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలు పెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు

# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷-టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్లు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటికి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్లు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# ఫిరాయింపు ఎంఎల్‌ఎల కేసు

(మొదటి పేజీ తరువాయి)

మంది విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ వేశారు. అలాగే, ఎంఎల్‌ఎలపై అనర్హత విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరో పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లను కలిపి ద్విసభ్య ధర్మాసనం విచారిస్తోంది. ఆ పది మంది ఎంఎల్‌ఎలపై అనర్హత వేటు వేసేలా తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ సుప్రీంకోర్టును అభ్యర్థిస్తోంది. ఈ క్రమంలో గత వాదనల్లో తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి విదితమే.తగిన సమయం, సరైన సమయం అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎంఎల్‌ఎల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహాన్ని కనబర్చింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నిబంధనల ప్రకారం పార్టీ మారిన ఎంఎల్‌ఎలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని గత విచారణలో అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు జోక్యం తర్వాతే స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయని బిఆర్ఎస్ అంటోంది. కాగా, పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌ఎలపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే తామే కలుగజేసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానిస్తూ విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

# రైతు పొలంలో నోట్ల కట్టాలు..?



**నల్లగొండ,ఫిబ్రవరి25:** రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమ వ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది.

# బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకు న్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

# 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)



ఎన్నికలకు దూరంగా ఉంది. పట్టభద్రుల స్థానంలో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థుల మధ్య ముక్కోణపు వార్ జరుగనుంది. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున పార్టీ అగ్రనేతలు ప్రచారం చేశారు.. కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. బీజేపీ అభ్యర్థికి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం చేశారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3,55,159 మంది పట్టబద్ర ఓటర్లు, 27088 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ స్థానంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు అధికారులు. ఈనెల 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే.. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది పోటీలో ఉండగా..మొత్తం ఓటర్లు 3,41,313 మంది ఉండగా పురుషులు 2,18,060 మంది, మహిళలు 1,23,250 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో టీచర్ల స్థానంలో 15 మంది పోటీ ఉండగా మొత్తం ఓటర్లు 25,921 మంది ఉండగా పురుషులు 16,364 మంది, మహిళలు 9,557 మంది ఉన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 19 మంది పోటీలో ఉండగా.. మొత్తం ఓటర్లు 24,905 మంది ఉండగా పురుషులు 14,940 మంది, మహిళలు 9,965 మంది ఉన్నారు.

# మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలి

**బొప్పూడి ప్రభను ప్రారంభించిన బాలాజీ, ప్రజలకు, జనసైనికులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభ కోటప్పకొండ తరలి వెళ్ళటానికి బాలాజీ మంగళవారం కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజి ప్రజలకు, జనసైనికులకు, వారి కుటుంబ సభ్యులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ప్రత్యేకత చాటే చిలకలూరిపేట ప్రభలు కోటప్పకొండ ఉత్సవాల్లో విద్యుత్ ప్రభలు ప్రత్యేకతను చాటుతాయని చిలకలూరిపేట నియోజకవర్గం ఆది నుంచి ప్రభలకు పెట్టింది పేరని బాలాజి వెల్లడించారు. ఆధ్మాత్మిక శోభను ఉట్టి పడేలా రాష్ట్రంలో మరెక్కడా కన్పించని విధంగా 80 నుంచి 100 అడుగుల ఎత్తున చిలకలూరిపేటలో నుంచి బయలు దేరి, త్రికోటేశ్వరస్వామి సన్నిదిలో కొలువుదీరే భారీ విద్యుత్ ప్రభలు శివరాత్రి వేళ భక్తులకు కనువిందు చేస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఆ దేవదేవుని దర్శనం అందేలా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారని, భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించిందని వెల్లడించారు. మనసారా కోరుకుని స్వామి దర్శనం సౌకర్యంగా జరిగి సుఖంగా తిరుగుముఖం పట్టాలంటే అధికారులు, పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక చింతనతో, భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు.

# ధనమల్లయ్య దేవాలయం కు నూతన రహదారి ఏర్పాటు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామ శివారులోని ధనమల్లయ్య స్వామి దేవాలయం కు వెళ్లే రహదారి ఎన్నో ఏళ్ల నుండి అధ్వానంగా ఉండటంతో దేవాలయం కొచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామ ప్రజలు అందరు సహకారంతో ధన మల్లయ్య స్వామి దేవాలయం కు వెళ్లే ఐదు కిలోమీటర్ల రహదారిని నిర్మించారు. దీంతో దేవాలయం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకె. రహదారిని ఏర్పాటు చేశామని గ్రామ ప్రజలు తెలిపారు. మహాశివరాత్రి రోజున నల్లమల అడవుల్లో స్వయంభుగా వెలసిన ధనమల్లయ్య స్వామి దేవాలయంలో గ్రామ పురోహితుడు గోలి విశ్వనాథం అయ్యగారు చే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ధన మల్లయ్య స్వామి దేవాలయానికి మండలంలోని వేలాదిమంది భక్తులు వస్తారని తెలిపారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని పక్కనే ఉన్న కోనేరులో నీళ్లను తీర్థం లాగా స్వీకరిస్తారని తెలిపారు. కోనేరులో నీళ్లు తాగితే సర్వ రోగాలు తొలగుతాయని నమ్మకం అని తెలిపారు.

# నేడు చింతపల్లిలో దొడ్డ మల్లేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండలం, చింతపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత దొడ్డమల్లేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం మహాశివరాత్రి వేడుకలు నిర్వహించనున్నారు. అనంతరం దేవాలయంలో పత్రి. సురేష్ అయ్యగారు చే ఉదయం నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమలు నిర్వహించినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భారీ అన్నదానికి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం సాయంత్రం గ్రామంలో తెనాలి వారిచే భరతనాట్యం, వందేమాతరం శ్రీనివాస్ సంగీత సారధ్యంలో మ్యూజికల్ నైట్, జబర్దస్త్ వారిచే ఆనందపరిచే కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని భక్త ప్రజలందరూ చింతపల్లి గ్రామంలో జరుగు మహాశివరాత్రి వేడుకలో పాల్గొని స్వామి వారి అనుగ్రహాలు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరారు.

# చివరి ఓటు పోలయ్యేవరకు అప్రమత్తతతో పనిచేయండి

**చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** నేటితో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసినందున,కూటమినాయకులు కార్యకర్తలు, బూత్, క్లస్లర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, సాధికారమిత్రలు పోలింగ్ రోజున ఎంతో అప్రమత్తతతో వ్యవహరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ప్రైవేట్ బ్యాంకుల సిబ్బందిని, ప్రభుత్వ విభాగాల సిబ్బందిని అసిస్ట్ సంస్థ సభ్యులను కలిసి ఆలపాటికి మద్ధతు తెలపాలని అభ్యర్థించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ఇప్పటివరకు జరిగిన ప్రచారం. గురువారం పోలింగ్ సరళిపై నాయకులు, ఎన్నికల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు, అందుబాటులో లేని వారితో ఫోన్లో మాట్లాడి పలుసూచనలు చేశారు. ఎన్నికల అధికారులతో మాట్లాడి పోలింగ్ ఏర్పాట్లగురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేసిన ప్రచారం ఒక ఎత్తు అయితే, నేడు జరిగే పోలింగ్ ఒకెత్తని, ఇన్నిరోజుల పడిన కష్టానికి తగిన ఫలితం దక్కాలంటే చివరిగంటల్లో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అందరికీ శివరాత్రి ఒకరోజు అయితే మనకు ఈ సారి రెండురోజులు వచ్చిందనే విషయం గుర్తించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా, ఎన్నికక విషయంలో నియోజకవర్గంలో ఎక్కడా చిన్న తప్పు కూడా జరగడానికి వీల్లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కూటమి నాయకులు జయరామీ రెడ్డి, 3 పార్టీల మండల అధ్యక్షులు, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, నరసింహారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పైనిర్లక్ష్యం వద్దు

**: మున్సిపల్ కమీషనర్ పీ శ్రీ హరిబాబు**





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పట్టణంలోతాగునీరు ,పారిశుధ్య విభాగాల్లో పని చేసే సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ఉరుకోబోనని చిలకలూరిపేట మున్సిపల్ కమీషనర్ పీ శ్రీ హరిబాబు హెచ్చరించారు.

మంగళవారం నాడు మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అకస్మికంగా తనిఖీ చేశారు .పట్టణంలో డ్రైనేజీలు .రహదారులు ఎప్పుడు శుభ్రంగా ఉండలని సూచించారు.పలు ప్రాంతాల్లో కుళాయి ల ద్వారా నీటి సరఫరాను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా పైపు లైన్ల రిపేర్లు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన అన్నా క్యాంటీన్ సందర్శించి అక్కడ ఉన్నవారితో కలిసి ఫుడ్ ఏవిధంగా ఉన్న పరిశీలించారు.

# కోటప్పకొండ భక్తులకు అసౌర్యం కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు

**కోటప్పకొండకు వెళ్లటానికి, తిరుగు ప్రయాణానికి రెండు మార్గాలు**

**భక్తులు పోలీసులు, అధికారుల సూచనలు పాటించాలి**

**రూరల్ సీఐ బి సుబ్బానాయుడు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** భక్తులు కోటి వేల్పుల అండ కోటప్పకొండ.. కోటొక్క ప్రభలు తెచ్చామయ్యా వచ్చి ఏలుకోవయ్యా త్రికోటేశ్వరయ్యా అని మనసారా కోరుకుని స్వామి దర్శనం సౌకర్యంగా జరిగి సుఖంగా తిరుగుముఖం పట్టాలంటే పోలీసుల సూచనలు పాటించాలని రూరల్ సీఐ బి సుబ్బానాయుడు చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు చేపట్టిందని వివరించారు.

**భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి**

చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకొనే భక్తుల కోసం ట్రాఫిక్ అవంతరాలు ఏర్పడకుండా మార్గ మధ్యలో ప్రతి చోట పోలీసులు పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. తిరుణాల సందర్భంగా చిలకలూరిపేట ప్రాంతంలో బందోబస్తు నిర్వహించటానికి సుమారు 500 మంది పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఇందులో ఇరువురు డిఎస్పీలు 9 మంది సిఐలు 18 మంది ఎస్సైలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. కోటప్పకొండకు వెళ్లటానికి, తిరిగి పట్టణానికి చేరుకోవడానికి వన్వే విధానాన్ని అవలింభిస్తున్నట్లు పేర్కొన్నారు. చిలకలూరిపేట వైపు నుంచి ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే భక్తులు పురుషోత్తపట్నం, యడవల్లి, యూటీ జంక్షన్ మీదుగా కోటప్పకొండ ఆర్టీసీ బస్టాండ్కు చేరుకోవాలన్నారు. వీఐపీలు యూటీ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్లో వాహనాలు నిలుపుకోవాలని సూచించారు. చిలకలూరిపేట నుంచి వచ్చే ట్రాక్టర్లు, ఇతర వాహనాలు పురుషోత్తపట్నం, యడవల్లి, అట్టల ఫ్యాక్టరీ రోడ్డు నుంచి కట్టుబడివారిపాలెం మీదుగా ప్రభల స్టాండ్ వద్దకు చేరుకోవాలన్నారు. తిరుగు ప్రయాణంలో క్రషర్ రోడ్డు మీదుగా యూటీ జంక్షన్ చేరుకొని కమ్మవారిపాలెం మీదుగా 52 ఎకరాల్లో ఉన్న టిడ్కో గృహ సముదాయం మీదుగా చిలకలూరిపేటకు చేరుకోవాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వాహనదారులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు.

**అప్రమత్తంగా మెలగాలి :**

తిరునాళ్ల సందర్భంగా భక్తులు అప్రమత్తంగా మెలగాలని సీఐ సుబ్బానాయుడు సూచించారు. పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో దొంగలు సంచరించే అవకాశం ఉందని, భక్తులు విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల సూచనల మేరకు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కోటప్పకొండకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**గుంటూరు,ఫిబ్రవరి25:** కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండతో పాటు ఇతర ఆలయాలకు సోమవారం నుంచి అదనపు బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీఅధికారులు తెలిపారు. భక్తులకు రద్దీకి అనుగుణంగాబస్సులను ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, కోటప్పకొండ కింద, పైనతో పాటు ఇతర శైవక్షేత్రాలలో మొత్తం క్యాంపులను ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బంది పర్యవేక్షించనున్నట్లు ఆర్ఎం తెలిపారు. అలానే మార్గమధ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు మొబైల్ టీమ్లను ఏర్పాటు చేశారు. కోటప్పకొండ పైకి, కిందకి రాకపోకల కోసం ప్రత్యేకంగా బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సాధారణ భక్తులతో పాటు వీఐపీల కోసం ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు ఆర్ఎం తెలిపారు. రెండు మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో బస్సులను తిప్పుతారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకునే వీలుంది. గుంటూరు నుంచి నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లవచ్చు.అటు చిలకలూరిపేట రోడ్డులో, ఇటు నరసరావుపేట వైపు కూడా ప్రత్యేకంగా బస్స్టేషన్ ఏర్పాటు చేసారు. వందలాది బస్సులు వెంట వెంటనే తిరుగుతుంటాయి.

# పట్టిసీమలో శివరాత్రి వేడుకలు

**ఏలూరు,ఫిబ్రవరి25:** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టిసీమలో సకల ఏర్పాట్లు చేశారు. .పోలవరం మండలం పట్టిసీమ రేవులో దైవదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు. తాటాకు పందిళ్లకు, మరుగుదొడ్లు, లైటింగ్, బారికేడ్లను ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని, అందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. గూడెం మండలం వీరంపాలెంలోని బాలాత్రిపుర సుందరీదేవి పీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికొచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో ఆలయ ప్రదక్షిణ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచన, దీక్షాధారణ, మహావిద్య పారాయణ, వేదపారాయణ, సర్వదేవతా ఆవాహనం, గోపూజ, సూర్యనమస్కారాలు, మహాలింగార్చన, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, మేధా సరస్వతి అమ్మవారికి లక్షపుష్పార్చన, విశ్వేశ్వరస్వామివారికి లక్ష బిల్వార్చన, ఆధ్యాత్మిక ఉపన్యాసం, భూప్రస్తార శ్రీచక్రార్చనతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. తెల్లవారుజాము నుంచి స్పటికలింగేశ్వర స్వామివారికినదీ జలాలతో అభిషేకాలు, 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం, వేదపారాయణ, రుద్రపారాయణ, రుత్వికులతో మహన్యాస పఠనం, మహాదేవునికి 12 రకాల విశేష ద్రవ్యాలతో మహాకుంభాభిషేకం చేస్తారు. విశ్వేశ్వర స్వామివారికి 11 లక్షల రుద్రాక్షలతో అర్చన, సర్వదేవతా హోమం, సంపూర్ణ పూర్ణాహుతి ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

# మన్నేపల్లిలో శివరాత్రి రోజు విష్ణుపూజ

**గుంటూరు,ఫిబ్రవరి25:** శివరాత్రి రోజు పరమశివుడికి పూజలు జరగడం సహజం. కానీ బొల్లాపల్లి మండలం మన్నేపల్లిస్వామి ఆలయంలో తిరునాళ్ల, వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించడం ప్రత్యేకత. ఇక్కడ శ్రీనివాసుడు మీసాలతో భక్తులకు దర్శనమిస్తాడు. స్వామిని కొలిచినవారికి సంతాన భాగ్యం కలుగుతుందని నమ్మకం. శివరాత్రి సందర్భంగా గుడికి వచ్చే భక్తుల కోసం దేవాదాయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వినుకొండకు 46కి.మీ దూరంలో బొల్లాపల్లి మండలం రావులాపురం పంచాయతీ పరిధిలోని కొండపైన మన్నేపల్లి పేరుతో వేంకటేశ్వరస్వామి వెలిశాడని భక్తుల నమ్మకం. శ్రీమహావిష్ణువు శ్రీనివాసుని అవతారంలో కలియుగ వైకుంఠం తిరుమలకు చేరడానికి ముందుగా ఈ కొండకు వచ్చారని ప్రతీతి. శివరాత్రి సందర్భంగా గుంటూరు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లా నుంచి వేలాదిగా భక్తుల తరలివస్తారు. శ్రీనివాసుడితోపాటు లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారు విగ్రహాలు ఉన్నాయి. అందుకే ఇది మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంగా ప్రసిద్ధికెక్కింది. వినుకొండ డిపో నుంచి నేరుగా దేవాలయం వరకు తిరునాళ్ల రోజు బస్సులు తిరుగుతాయి.

# యాగంటిలో శివరాత్రి ఏర్పాట్లు

**కర్నూలు,ఫిబ్రవరి25:** శివరాత్రిని పురస్కరించుకొని యాగంటి క్షేత్రం ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. క్యూలైన్ల వెంట చలువ పందిళ్లు, అవసరమైన చోట శామియానాలు, లైటింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దాతల సహకారంతో మజ్జిగ పాకెట్లను భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో శానిటైజేషన్ పూర్తి చేసి అవసరమైన చోట టస్ట్బిన్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ట్యాంకులు, కొళ్ళాయి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవసరమైన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు.

# పుణ్యస్నానాలకు రాజమండ్రి గోదావరి తీరం సిద్ధం

**రాజమహేంద్రవరం,ఫిబ్రవరి 25:** మహాశివరాత్రికి రాజమహేంద్రవరం గోదావరి ఘాట్ల వద్ద స్నానం ఆచరించేందుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. .పుష్కరాలరేవు, గౌతమి ఘాట్, వీఐపీ ఘాట్లను అధికారులు పరిశీలించారు.అలాగే నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రేవులకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రేవులోను ప్రజలకు సూచనలు ఇచ్చే పబ్లిక్ అడ్రాసింగ్ సిస్టమ్ ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్పొరే షన్, మెడికల్, ఫిషరీస్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులతో జాయింట్ కంట్రోల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఘాట్లో పారిశుధ్యం బాగుండాలని, రేవుల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయా లని, భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలుగకుండా జాయింట్ కంట్రోల్ కమిటీ 24గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారుల పర్యవేక్షణ అత్యంత కీలకమని చెప్పారు. మహిళలు బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయాలన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

**కడప,ఫిబ్రవరి 28:** జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రం పొలతల. పార్వతీ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ముస్తాబైంది. పెండ్లిమర్రి మండలం గంగనపల్లె గ్రామ పంచాయతీ శేషాచల పర్వత శ్రేణుల్లోని పాలకొండల్లో పొలతల మల్లికార్జునుడు కొలువై ఉన్నాడు. ఇక్కడికి వచ్చే భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం రోజు రాష్ట్ర నలుమూలల నుంచే కాక కర్ణాటక నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. ఈ క్షేత్రంలో మల్లికార్జునుడితో పాటు పార్వతీదేవి, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏడుగురు అక్కదేవతలు, పులిబండెన్న, వినాయక, సుబ్రమణ్యస్వామి, కాశిరెడ్డినాయనస్వాములు నిత్యం ప్రజలచే పూజలు అందుకుంటున్నారు. పొలతల క్షేత్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి కాశిరెడ్డినాయన ఆశ్రమం వారు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. కాశిరెడ్డినాయన కూడా ఈ క్షేత్రంలో పర్యటించి పూజలు నిర్వహిం చారని ఆలయ పెద్దలు తెలియజేశారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షల మంది భక్తులకు అన్నిరకాల వంటలను అన్నదాన సత్రం సిద్ధం చేస్తుంది. పొలతలకు చేరే మార్గం పొలతలకు వెళ్లేందుకు ఆర్టీసీ వారు బస్సులను ఏర్పాటు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేంద్రంపై మరో భాషా యుద్ధమే.. ఎంపీ సీట్లు తగ్గితే సమరమే..



**తమిళనాడు:**హిందీ అంటే అంతెత్తున ఎగిరి దూకే తమిళనాడు మరోసారి భాషా ఉద్యమానికి కేంద్రంగా మారనుందా? హిందీని తమపై రుద్దొద్దు అంటూ పెద్ద యుద్ధమే సాగించిన తంబీలు మళ్లీ తిరుగుబాటు చేయనున్నారా? పరిస్థితులు చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మరోసారి కత్తి దూశారు.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యావిధానం ను (ఎన్ఈపీ) తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వం దాని అమలు చేసేది లేదంటోంది.. ఎన్ఈపీలో భాగమే త్రిభాషా సూత్రం. దీంతో మోదీనే నేరుగా రంగంలోకి దిగి ఇటీవల భాషల మధ్య వైషమ్యాలు రేపొద్దని.. అవి పరస్పర సహకారంతోనే ఎదిగాయని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.అయితే, నూతన విద్యా విధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దుతున్నారని.. రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేశారని ఇప్పటికే మండిపడుతున్న స్టాలిన్.. ఎన్ఈపీని ఉద్దేశిస్తూ మరోసారి మాట్లాడారు. మరో భాషా యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఇక లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా స్టాలిన్ స్పందించారు. ఇది దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి అని అభివర్ణించారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్షం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జనాభా నియంత్రణ భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యమని.. ఇందులో తమిళనాడు విజయం సాధించిందన్నారు. తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంటు సీట్లు తగ్గే ప్రమాదాన్ని రాష్ట్రం ఎదుర్కొంటోందని అన్నారు. సీట్లు తగ్గితే.. ప్రస్తుతం ఉన్న 39 సీట్లు 31 అవుతాయని పేర్కొన్నారు.కాగా, స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర స్పందించింది. భాషలను రాజకీయ కోణంలో చూడొద్దని కోరింది. ఈ నేపథ్యంలోనే తమిళనాడుతో పెట్టు కోవ దంటూ స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మోదీ.. భాషల మధ్య మంటలు పెట్టొద్దంటూ హితబోధ చేశారు. భాషల మధ్య ఎప్పుడూ వైరం లేదని.. పరస్పరం చేయూతతో సంపన్నమయ్యాయని తెలిపారు. తాజాగా భాష అంశంపై స్పందిస్తూ.. స్టాలిన్ చేశారు.

# మహాశివరాత్రి రోజు బ్యాంకులకు సెలవు ఉందా..?.. లేదా..?



**హైదరాబాద్** :మహాశివరాత్రి పండుగ హిందువులకు ఎంతో ముఖ్యమైనది. దేశవ్యాప్తంగా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. అయితే ఫిబ్రవరి 26 మహాశివరాత్రి రోజున ఉత్తర్ ప్రదేశ్, కేరళ, ఛత్తీస్ గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఒడిషా, పంజాబ్, ఆంధ్ర పదేశ్, తెలంగాణ, గుజరాత్, జమ్ము కశ్మీర్, మిజోరాం, మహారాష్ట్ర, హరియాణా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని బ్యాంకులకు సెలవు ఉండనుంది. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ రంగ బ్యాంకులకు బంద్ ఉండనుంది.అయితే బ్యాంకులు బంద్ ఉన్నా నెట్ బ్యాంకింగ్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగనున్నాయి. బ్యాంకింగ్ సైట్లు, యూపీఐ యాప్స్, ఏటీఎం సర్వీసెస్ మాత్రం అలాగే కొనసాగనున్నాయి. ఫిబ్రవరి నెలలో భారీగానే బ్యాంకులకు సెలవులు వచ్చాయి.ముఖ్యంగా ఫిబ్రవరి 3వ తేదీ సరస్వతి పూజ, మునిసిపల్ కార్పొరేషన్ జనరల్ ఎలక్షన్ నేపథ్యంలో ఫిబ్రవరి 11వ తేదీ, సంత్ రవిదాస్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 12వ తేదీ, ఫిబ్రవరి 15 లూయి నాగి -ని బ్యాంకులు బంద్, ఇక చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 19వ తేదీ, ఫిబ్రవరి 20 స్టేట్ డే, ఫిబ్రవరి 21 జనరల్ ఎలక్షన్స్, ఫిబ్రవరి 26 మహాశివరాత్రి, ఫిబ్రవరి 28 లోజర్ సందర్భంగా భారీగా బ్యాంకులకు సెలవులు వచ్చాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులకు సెలవు ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో ఒకే రోజు సెలవు ఉండదు. ఆయా రాష్ట్రాల, ప్రాంతాల పండుగలు, ఇతర కార్యక్రమాల కారణంగా బ్యాంకులకు సెలవు ప్రకటిస్తుంది ఆర్బీఐ.


# తాగునీటి సంక్షోభంలో హైదరాబాద్... ఆధారాలతో సహా చెప్పిన మాజీమంత్రి!

**హైదరాబాద్** :హైదరాబాద్ నగరంలో తాగునీటి సమస్య రోజురోజుకీ పెరుగుతున్న పరిస్థితి ఉంది. ఇక ఇదే విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఎండాకాలం ప్రారంభంలోనే హైదరాబాద్ వాసులకు తాగునీటి కటకట తప్పడం లేదని ఆయన పేర్కొన్నారు. గణాంకాలతో సహా తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాల పరిస్థితిని హరీష్ రావు వెల్లడించారు.అడుగంటుతున్న భూగర్భ జలాలుకెసిఆర్ పాలనలో హైదరాబాద్ నగరం ఇటువంటి తాగునీటి సంక్షోభాన్ని ఎప్పుడు చూడలేదని, కానీ ఇప్పుడు వేసవి ప్రారంభానికి ముందే బోర్లు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పుడే నీళ్ల ట్యాంకర్లను కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని ముందు ముందు పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో నీటి సంక్షేమం ఏర్పడిందని చరిత్ర



చెబుతుందని, ఇప్పుడు ఇది మళ్ళీ నిరూపితమైందని హరీష్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని 2.88బిలియన్ క్యూబిక్ మీటర్లు తగ్గాయని నివేదికలు చెబుతున్నాయి అన్నారు. దేశంలోనే అత్యంత దారుణమైన క్షీణతలలో ఇది ఒకటని పేర్కొన్నారు. హైదరాబాదులో 15% అధిక వర్షపాతం పడినప్పటికీ భూగర్భ జలాలు 1.33 మీటర్లు పడిపోవడం దారుణం అన్నారు.కూకట్ పల్లిలో పరిస్థితి దారుణంఇక కూకట్పల్లిలో పరిస్థితి మరీ దారుణంగా ఉందని అక్కడ భూమికి 25.90 మీటర్ల దిగువన భూగర్భ జలాలు పడిపోయాయని హరీష్ రావు పేర్కొన్నారు అసలు ఏం జరుగుతుందో ప్రభుత్వానికి తెలుసా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథ పైపుల ద్వారా మంచినీటిని అందించామని మిషన్ కాకతీయతో వేలాది చెరువులను పునరుద్ధరించామని గుర్తు చేశారు.కాంగ్రెస్ కు తాగునీటి సమస్యల పట్టింపేదికానీ కాంగ్రెస్ హయాంలో నీటి వనరులు ఎండిపోతున్నాయని వారు అన్ని విధాలుగా విఫలమయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వీయ ప్రమోషన్లలో, రాజకీయ ప్రతీకారంతో బిజీగా ఉందని, ప్రజల తాగునీటి సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యత నుంచి పారిపోతుందని హైదరాబాద్ ఎండిపోతున్నా పట్టింపు లేని తీరు వారి పాలనా వైఫల్యానికి నిదర్శనం అన్నారు

# అంజన్న వ్యాఖ్యలపై స్పందించిన జగ్గారెడ్డి



**హైదారబాద్, ఫిబ్రవరి 25:** కాంగ్రెస్ పార్టీలో అగ్రస్థానంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గ నేతలపై సికింద్రాబాద్ మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ చేసిన సంచలన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పందించారు. మంగళవారం హైదరాబాద్లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోని ఇతర కులాలకు చెందిన నాయకులు.. రెడ్డి సామాజిక వర్గంపై చేసిన విమర్శల్ని తప్పుగా తీసుకోకండని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు స్వేచ్ఛ ఎక్కువ అన్నారు. రెడ్డి సామాజిక వర్గంపై.. ఇతర కులాలకు చెందిన కొందరు నేతలు చేసిన వ్యాఖ్యలను మన తోటి సోదరులు చేసిన వ్యాఖ్యలుగానే భావించాలని వారికి హితవు పలికారు.రెడ్డి సామాజిక వర్గం అన్ని కులాలు, మతాలకు సంబంధించిన వాళ్ళతో సఖ్యంగా, స్నేహంగా కలిసి మెలిసి జీవనం సాగించే సామాజిక వర్గమని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అభివర్ణించారు. ఎటువంటి కష్టం కానీ.. సమస్య కానీ వచ్చినా వారిని కలిసి.. వారి కష్టాలు, ఆయన పేర్కొన్నారు.

# సమితిలో సంచలనం.. ఉక్రెయిన్ పై రష్యాకు అమెరికా మద్దతు.. భారత్ గైర్హాజరు!

**అమెరికా :**ఉక్రెయిన్ కోల్పోయిన భూభాగాలు రష్యా నుంచి తిరిగొస్తాయని భావించొద్దు.. అంటూ ఇటీవలే అత్యంత దారుణ ప్రకటన చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మూడేళ్లుగా యుద్ధాన్ని ఎగదోసి ఉక్రెయిన్ నిలువునా నష్టపోవడానికి కారణమైన దేశం అమెరికా. ఇప్పుడు మరోసారి గట్టి దెబ్బకొట్టింది. కీలకమైన ఐక్యరాజ్య సమితిలో ఉక్రెయిన్ విషయంలో రష్యాకు మద్దతుగా అమెరికా ఓటేసింది.

ఇప్పటివరకు మూడేళ్ల యుద్ధంలో ప్రతి సందర్భంలోనూ ఉక్రెయిన్ కు మద్దతుగా ఐక్యరాజ్య సమితిలో ఓటు వేసింది అమెరికా. అలాంటి ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఒక్కసారిగా రూటు మార్చింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అంటేనే కంపరమొత్తుతున్న ట్రంప్.. అవకాశం ఉన్న ప్రతిసారీ రష్యాతో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధం అవుతున్నారు. జెలెన్ స్కీని నియంత అని నిందించి.. పుతిన్ ను మాత్రం నియంత కాదని పేర్కొనే వరకు వెళ్లారు.తాజాగా ఉక్రెయిన్ పై రష్యా దురాక్రమణను ఖండిస్తూ.. సైన్యాన్ని వెంటనే ఉపసంహరించాలని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అమెరికా





వ్యతిరేకించింది. ఉక్రెయిన్ లో రష్యా దురాక్రమణను ఖండిస్తూ, ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఇవ్వాలని చేసిన తీర్మానాన్ని.. అమెరికా, రష్యా, ఇజ్రాయిల్, ఉత్తర కొరియాతో పాటు వీటితో అనుబంధం ఉన్న14 దేశాలు ఖండించడం గమనార్హం. అయినా ఈ తీర్మానాన్ని యూఎస్ జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. అనుకూలంగా 93, వ్యతిరేకంగా 18 ఓట్లు వచ్చాయి. 65 మంది గైర్హాజరయ్యారు. భారత్, అర్జెంటీనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, చైనా, ఇరాన్ కూడా ఓటింగ్ కు దూరంగా ఉన్నాయి దౌత్య సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశంతో ట్రంప్ ఆలోచనకు మిత్ర దేశాలన్నీ సహకరించాయి.ప్రాణ నష్టంపై మొసలి కన్నీరు..ఉక్రెయిన్ లో జరిగిన ప్రాణ నష్టానికి సమితి జనరల్ అసెంబ్లీలో సంతాపం వ్యక్తం చేశారు. యుద్ధం ఆపివేసి.. చిరకాల శాంతి నెలకొనేలా చూడాలని సంక్షిప్త తీర్మానాన్ని అమెరికా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సమావేశంలో ప్రవేశపెట్టనుంది. ఆ తర్వాత.. యుద్ధానికి మూలాలనూ పరిష్కరించాలంటూ ఓ సవరణను రష్యా ప్రతిపాదించే యోచనలో ఉంది. అయితే, యుద్ధంపై ఈ మూడేళ్లలో చేసిన తీర్మానాలను అమలు చేయాలని ఉక్రెయిన్, ఈయూ పట్టుబడుతున్నాయి.మొత్తమ్మీద ఎన్నడూ లేని విధంగా ఐక్యరాజ్య సమితిలో ఉక్రెయిన్ కు వ్యతిరేకంగా, రష్యాకు మద్దతుగా అమెరికా ఓటేయడం చరిత్రలో నిలిచిపోనుంది. ఉక్రెయిన్ నుంచి రష్యా వైదొలగాలనే ఈ తీర్మానానికి చాలా యూరప్ దేశాలు మద్దతు ప్రకటించాయి.

# మోడీ ప్రభుత్వంలో డాలర్ టు రూపాయి 62-87!



**ఢిల్లీ :**భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి, భారతీయ రూపాయి మారకపు రేటు అనేక ఆర్థిక, భౌగోళిక , రాజకీయ సంఘటనల ద్వారా ప్రభావితం చేయబడింది. స్వాతంత్ర్యం తర్వాత, 1 .76గా ఉంది. కానీ ఆ తర్వాత కాలక్రమేణా మారకపు విలువలో మార్పులు వచ్చాయి.భారతదేశం 1950లో గణతంత్రంగా అవతరించింది, మరియు 1952లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ సమయంలో 1 4.76గా ఉంది. కానీ భారతదేశ ఆర్థిక విధానాలు, దిగుమతుల పెరుగుదల, చమురు ధరలు, మరియు అంతర్జాతీయ ఆర్థిక పరిణామాల కారణంగా రూపాయి విలువ తగ్గింది.-రూపాయి విలువ ఇలా పెరిగింది2001లో 1 47గా ఉండగా, ఇరవై సంవత్సరాల కాలంలో, భారత ఆర్థిక వృద్ధి వల్ల దిగుమతులకు డిమాండ్ పెరిగింది, ఇది కరెంట్ ఖాతా లోటును పెంచింది. దీనివల్ల రూపాయి మారకపు విలువ దశల వారీగా తగ్గుతూ వచ్చింది. ముఖ్యమైన సంఘటనలు: 2008 ఆర్థిక మాంద్యం వల్ల రూపాయి మారకపు విలువపై ప్రతికూల ప్రభావం చూపింది. 2013 లోటస్ టేపర్ టాంట్రం వల్ల రూపాయి భారీ ఒత్తిడిని ఎదుర్కొంది, మారకం రేటు ?68కి చేరింది.2014 మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 2014లో 1 విలువ ?62 ఉండగా 2023 నాటికి ?83కి దారుణంగా పెరిగింది. ఈరోజుకు మోడీ హయాంలో మరింతగా రూపాయి విలువ పడిపోయి నేటికి 1 డాలర్ కు రూ.86.84 కు పడిపోయింది. ఇంతటి భారీ రూపాయి పతనం మోడీ ప్రభుత్వంలోనే జరగడం ఆ ప్రభుత్వం ఆర్థిక విధానాల వైఫల్యంగా నిపుణులు చెబుతున్నారు. 2020-2025 కాలంలో కోవిడ్-19, చమురు ధరల పెరుగుదల, ప్రపంచ ఆర్థిక అస్థిరత, విదేశీ పెట్టుబడుల వెనకడుగు వంటి కారణాలతో రూపాయి మరింత క్షీణించింది.- రూపాయి పతనం వల్ల ప్రభావాలులి దిగుమతులపై ప్రభావం : చమురు, గోల్డ్, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు పెరుగుతాయి. దేశీయ వినియోగదారులకు ధరల భారంగా మారుతుంది.ద్రవ్యోల్బణం పెరుగుదల : ధరలు పెరగడం వల్ల సామాన్య ప్రజల ఖర్చు పెరుగుతుంది. ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచడం ద్వారా నియంత్రించే ప్రయత్నం చేస్తుంది.ఎగుమతిదారులకు లాభం : ఐటీ, ఫార్మా, టెక్స్టైల్ కంపెనీలకు లాభకరం కావచ్చు. కానీ, దిగుమతులపై ఆధారపడే వ్యాపారాలకు నష్టమే.- మోడీ ప్రభుత్వంలో రూపాయి మరింత పతనం.. దీనికి ప్రధాన కారణాలు:మోడీ ప్రభుత్వ దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక విధానాల వల్ల రూపాయి మరింతగా పతనం అవుతోంది. ఎగుమతులు , దిగుమతుల మధ్య వ్యత్యాసంతో ఈ పతనం కొనసాగుతోంది. భారతీయ ఆర్థికత వృద్ధి రేటు మందగించడం.. చమురు ధరల పెరుగుదల , కేంద్ర బ్యాంక్ యొక్క పాలసీలు ఈ రూపాయి పతనానికి దారితీస్తున్నారు. దీన్ని నివారించడంలో మోడీ సర్కార్ ఘోరంగా విఫలం అవుతోంది.2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 1 62గా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయిని డాలర్ తో పడిపోకుండా మంచి ఆర్థిక విధానాలే అనుసరించింది. కానీ మోడీ సర్కార్ ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోలేదు. దీంతో 2025 నాటికి డాలర్ తోరూపాయి ?87కి చేరింది. ఇది యూపీఏ హయాంలో కంటే భారీ క్షీణతగా చెప్పవచ్చు. రూపాయి విలువను నిలబెట్టడంలో మోడీ ప్రభుత్వం పెద్దగా ప్రభావం చూపలేకపోయిందని విమర్శలు ఉన్నాయి.భారతీయ రూపాయి మారకం విలువ అనేక అంతర్జాతీయ , దేశీయ అంశాల ప్రభావానికి లోనవుతోంది. దీని విలువను స్థిరంగా ఉంచడానికి ప్రభుత్వ విధానాలు, వాణిజ్య ధోరణులు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు కీలక పాత్ర పోషిస్తాయి. మోడీ హయాంలో రూపాయి భారీగా క్షీణించినప్పటికీ, దీని వెనుక ఉన్న గణాంకాలను అంతర్జాతీయ ప్రభావాలను పరిశీలించడం అవసరం. రాబోయే రోజుల్లో భారత ప్రభుత్వం తీసుకునే ఆర్థిక చర్యలు రూపాయి భవిష్యత్ మార్గాన్ని నిర్ణయించనున్నాయి.రూపాయి పతనం నియంత్రించడానికి దీర్ఘకాలిక ఆర్థిక సంస్కరణలు, వాణిజ్య వ్యూహాలు అవసరం. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో మెరుగైన ఆర్థిక విధానాలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# నన్ను తొక్కేశారు.. కాంగ్రెస్ రెడ్లపై మాజీ ఎంపీ సంచలన ఆరోపణలు

**సికింద్రాబాద్ :**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల కలకలం సద్దుమణగక ముందే తెలంగాణ కాంగ్రెస్ కు చెందిన మాజీ ఎంపీ తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీలో రెడ్ల ఆధిపత్యాన్ని ఆయన ప్రశ్నించారు. ఇటీవల సీనియర్ నాయకుడు వీహెచ్ తో వాగ్వాదానికి దిగిన సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్.. తాజాగా కాంగ్రెస్ లోని రెడ్డి వర్గం నాయకులపై మండిపడ్డారు. తనకు యూపీఏ ప్రభుత్వ హయాంలో గతంలో కేంద్ర మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అసలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలు తనకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కూడా దక్కకుండా చేయాలని అనుకున్నారని, కానీ, అగ్ర నేత సోనియాగాంధీకి బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ సిఫార్సు చేయడంతో ఈ ఎత్తుగడ ఫలించలేదని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఓడిపోయే సమయంలో ఎంపీ టికెట్ ఇచ్చారని.. గెలిచే టైంలో ఇవ్వలేదన్నారు. గత ఏడాది ఎన్నికల్లో సికింద్రాబాద్ టికెట్ ను మాజీ మంత్రి దానం నాగేందర్ కు ఇచ్చిన సంగతి తెలిసిందే.



దీన్ని ప్రస్తావిస్తూనే అంజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఓడిపోయి ఎంపీగా ఎలా పోటీ చేస్తారనే ప్రశ్నలకు సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి సంగతి ఏమిటని ప్రశ్నించారు. వేరే పార్టీలోని దానం నాగేందర్ ను తీసుకొచ్చి ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని ప్రస్తావించారు.సీఎం రేవంత్ రెడ్డిని రెడ్డి వర్గం నాయకులే వ్యతిరేకించారని.. ఇప్పుడు ఆయన సీఎం అయ్యాక వారే పక్కనచేరారని అంజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక పార్టీలో భజన సంఘాలు వచ్చాయని వ్యంగ్యంగా పేర్కొన్నారు. రేవంత్ కష్ట కాలంలో ఉన్నప్పుడు యాదవ సమాజం అండగా నిలిచిందని.. అందుకే సదర్ ను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వకుంటే సహించేది లేదని మండిపడ్డారు.రెడ్లు ఎందరు? వారికి ఎన్ని పదవులు?తాను కేంద్ర మంత్రి కాకుండా రెడ్డి నేతలు అడ్డుపడ్డారని.. బీసీలకు రెండు రాజ్యసభ స్థానాలే ఇస్తారా? అని అంజన్ ప్రశ్నించారు. రెడ్లు ఎందరు ఉన్నారు? వారికి ఎన్ని మంత్రి పదవులు ఇచ్చారు? అని నిలదీశారు. బీసీలకు ప్రాధాన్యం లేని శాఖలు ఇస్తారని.. రెవెన్యూ, ఫైనాన్స్ వంటి బలమైన శాఖను ఇవ్వరని ఆరోపించారు. రెడ్డి నాయకులు ఎవరినైనా ఎదగనిచ్చారా? తండ్రీ కొడుకులు, భార్యభర్తలు 20 ఏళ్లుగా పదవులు అనుభవిస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారని అంజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎవరు చెప్పారు అమ్మా.. ఎవరు చెప్పారు తల్లీ.. : మండలిలో లోకేశ్ ఉగ్రరూపం



**విశాఖ :**టీడీపీ యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉగ్రరూపం చూపించారు. మండలి బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఆయన వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలు ఓ రేంజ్ కౌంటర్ ఇచ్చిపడేశారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతుపై వైసీపీ ఎమ్మెల్సీ చేసిన కామెంట్స్ ను విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి అన్ కండీషనల్ గా తాము మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేకపోతే కేంద్రంలో మోదీ ప్రభుత్వమే ఉండదన్నట్లు మాట్లాడుతున్నారన్న వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎవరు చెప్పారు అధ్యక్షా.. ఎవరు చెప్పారు తల్లి.. ఎవరు చెప్పారు అమ్మా అంటూ ఎమ్మెల్సీని లోకేశ్ నిలదీశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ కండీషనల్ గా ఎన్డీఏకి మద్దతు ప్రకటించామని, ఎన్నికలకు ముందే తమ కూటమి ఏర్పడిందని చెప్పారు. తాము పదవులు అడగలేదని, రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతున్నామని వివరించారు. గత ప్రభుత్వం చేతకానితనం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని కేంద్రానికి నివేదించి పోలవరం, అమరావతికి నిధులు తెచ్చామని, విశాఖ రైల్వే జోన్ సాధించామని తెలిపారు. మేము ఎక్కడా అనని మాటలను వైసీపీ ఎమ్మెల్సీ ఎలా అంటారని నిలదీశారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ సభ్యులు అనని మాటలను ఎమ్మెల్సీ వరుదు కల్యాణి చెప్పడం కరెక్టు కాదన్నారు. తాము అన్ కండీషనల్ గా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వానికి సపోర్టు చేశామన్నారు. మీ నాయకుడు, పులివెందుల ఎమ్మెల్యే ఏమన్నారు.. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారని, కానీ ఏమైందని ప్రశ్నించారు. ఐదేళ్లు అన్ని బిల్లులకు సపోర్టు చేశారని, ప్రత్యేక హోదా తేలేకపోయారని విమర్శించారు. టీడీపీ, జనసేన కలిపి ఎన్నికలకు ముందే బీజేపీకి మద్దతు ప్రకటించామని, డబుల్ ఇంజిన్ సర్కారు తెచ్చామన్నారు.రైల్వే జోన్ ఎవరు కాపాడారు? విశాఖ ఉక్కుకు రూ.13 వేల కోట్లు తెచ్చాం.. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీలు గతంలో ఏం చేశారంటూ లోకేశ్ ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కేంద్రానికి మద్దతు చెబుతున్నామని మళ్లీ మళ్లీ పునరుద్ఘాటించారు. తమ మద్దతు లేకపోతే కేంద్రం లేదన్న మాటలను మేము ఎక్కడా అనలేదని, ఎమ్మెల్సీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శాండ్ విచ్ జనరేషన్ కష్టాలు మామూలుగా లేవుగా?

**హైదరాబాద్ :**సంపాదన ఉన్నప్పటికి సంతోషంగా లేని జీవితం ఒకటి ఉంటుందా? అంటే.. శాండ్ విచ్ జనరేషన్ జనాల్ని చూపిస్తే అవును అనకుండా ఉండలేరు. నిత్యం కష్టపడుతూ.. తీవ్రమైన ఒత్తిడికి గురయ్యే ఈ బ్యాచ్ వారి ఇబ్బందుల్ని.. వారికి ఎదురయ్యే కష్టాల్ని చూస్తే.. అయ్యో పాపం అనాల్సిందే. సినిమాటిక్ గా ఉండే వీరి కష్టాల గురించి తాజా ఒక సర్వే రిపోర్టు వెల్లడించింది. ఇంతకూ శాండ్ విచ్ జనరేషన్ అని ఎవరిని అంటారు? అన్న సందేహం రావొచ్చు. అక్కడికే వస్తున్నాం. 35-54 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారిని శాండ్ విచ్ జనరేషన్ గా అభివర్ణిస్తున్నారు. వీరి పరిస్థితి శాండ్ విచ్ మాదిరే ఉంటుంది మరి. ఓవైపు పిల్లల ఫ్యూచర్ కోసం పొదుపు చేయాలి. మరోవైపు వారి చదువుల కోసం ఖర్చు చేయాలి. ఇంకోవైపు జీవిత భాగస్వాముల ఇష్టాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వీటితో పాటు తల్లిదండ్రులకు వైద్యం.. వారి జీవనానికి అవసరమైన ఖర్చుల్ని చూసుకోవాలి. ఇన్ని ఒత్తిళ్ల మధ్య వారి జీవితం సాగుతూ ఉంటుంది.మన దేశంలో ఈ తరానికి సంబంధించిన నాలుగు వేల మందితో ఒక బీమా సంస్థతో పాటు మరో సంస్థ కలిసి సర్వే చేశాయి. సర్వే రిపోర్టు ప్రకారం



60 శాతం మంది భవిష్యత్తు ఆర్థిక భద్రత గురించి భయపడుతున్న విషయాన్ని వెల్లడించారు. ఎంత ఆదా చేసినా.. ఎంత పెట్టుబడి పెట్టినా భవిష్యత్ అవసరాల కోసం సరిపోదున్న ఆందోళనలో వారున్నట్లుగా రిపోర్టు పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 50 శాతం మందిలో తమ వద్ద ఉన్న డబ్బులు ఎప్పుడైనా అయిపోవచ్చున్న భయాందోళనలో ఉన్నట్లుగా వెల్లడించారు.ఈ జనరేషన్ వారు ఎక్కువగా అప్పులు తీసుకోవటం.. క్రెడిట్ కార్డుల్ని వినియోగించటం..ఖర్చులను తట్టుకోవటం కోసం గతంలో పెట్టిన పెట్టుబడులను ముందే వెనక్కి తీసుకోవటం లాంటివి చేస్తున్నట్లుగా గుర్తించారు. పిల్లల చదువులు.. వారి కెరీర్ అవసరాలు తీర్చటం.. తల్లిదండ్రులు ఆరోగ్య ఖర్చులు.. వ్యక్తిగత జీవితంలో సమతుల్యత కోసం వారి తిప్పలు అన్ని ఇన్ని కావన్న విషయాన్ని వెల్లడించారు. ఇంతా చేస్తే.. వీరి ఆదాయాలు మరీ తక్కువగా ఉంటాయా? అంటే ఉండవనే చెప్పాలి. సర్వే ప్రకారం ఈ జనరేషన్ వారి ఆదాయాలు రూ.లక్ష నుంచి రూ.2.5లక్షల వరకు ఉంటుందని తేలింది. ఇంత సంపాదిస్తున్నా.. అవసరానికి తగినంత సంపాదిస్తున్న సంతోషం వీరిలో ఉండదని గుర్తించారు. అంతేకాదు.. ఏదైనా కొంటే అనవసరంగా డబ్బుల్ని వేస్టు చేస్తున్నామన్న భావనలో వీరు ఉంటారని రిపోర్టు వెల్లడించింది. ఈ ఆందోళన వారిలో మనీ డిస్మార్ఫియా భావనకు గురి చేస్తుందని పేర్కొన్నారు.ఇలాంటివి మీలోనూ.. మీకు తెలిసిన వారికి ఉంటే.. వారు చేయాల్సింది సరైన ఆర్థిక ప్రణాళికను వేసుకోవటం.. ఆర్థిక సలహాదారుల సూచనల్ని పాటిస్తే ఈ ఒత్తిడి నుంచి కాస్త రిలీఫ్ అయ్యే వీలుందని చెబుతున్నారు.

# మండలిలో మంట లోకేష్ వర్సెస్ వైసీపీ

**అమరావతి :**శాసన సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన మండలిలో మంగళవారం.. మంత్రి నారా లోకేష్ వర్సెస్ వైసీపీ సభ్యుల మధ్య వాడివేడి వాగ్యుద్ధం జరిగింది. కేంద్రం నుంచి రాష్ట్రం వరకు.. అనేక విషయాలను వైసీపీ నాయకులు వరుస పెట్టి ప్రశ్నించారు. దీనికి నారా లోకేష్ సమర్థవంతంగా సమాధానం చెప్పారు. తొలుత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చైర్మన్ మోషేన్ రాజు చర్చ చేపట్టారు. ఈ సమయంలో వైసీపీ ఫ్లోర్ లీడర్ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అబద్ధాలే చెప్పారని అన్నారు.
ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వకపోయినా.. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్టు చెప్పించారని బొత్స వ్యాఖ్యానించారు. దీనికివైసీపీ మరో సభ్యురాలు వరుదు కళ్యాణి వంత పాడుతూ.. ఔను.. నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోయినా.. వైసీపి ఇచ్చిన వాటిని కూడా.. తమ ఖాతాలో వేసుకుంటున్నారని వాదించారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న నారా లోకేష్.. తాము అలా చెప్పలేదని.. నాలుగు లక్షల ఉద్యోగాలు ఏడాదికి ఇస్తామని మాత్రమే చెప్పామన్నారు.అనంతరం.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం టీడీపీ పై ఆధారపడి ఉందన్న వైసీపీ ఎమ్మెల్సీల వాదనను కూడా నారా లోకేష్ బలంగా తిప్పికొట్టారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తమపై ఆధారపడి లేదని చెప్పారు. అంతేకాదు.. తాము ఎన్నికలకు ముందే.. ఎన్డీయేలో చేరామని.. ఎలాంటి షరతులు పెట్టలేదని.. కాబట్టి.. ప్రత్యేక హొదాకు.. షరతులకు ముడిపెట్టలేదన్నారు. అయితే.. నారా లోకేషష్ మాట్లాడుతున్న సమయంలో పదే పదే వైసీపీ సభ్యులు కూడా మైకు కోసం ప్రయత్నించారు.దీంతో మండలిలో ఇరు పక్షాల మధ్య వాగ్యుద్ధం జోరుగా సాగింది. జనాలపై 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారన్న వైసీపీ నేతల వ్యాఖ్యలపై నారా లోకేష్.. దీటుగా సమాధానం చెప్పారు. ఇదంతా వైసీపీ చేసిన పాపాల వల్లే




జరిగిందన్నారు. ఆనాడు ఎక్కువ ధరలకు ఒప్పందం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. ఇక, మాతృవందనం పథకాన్ని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ విమర్శించగా.. మీరు కూడా అమ్మ ఒడి పథకాన్ని ఏడాది తర్వాతే ప్రారంభించారని లోకేష్ గుర్తు చేశారు. ఇలా.. ఒకరికి ఒకరు మాటా మాటా అన్నట్టుగా మండలిలో పోరు సాగడం గమనార్హం.

# వైసీపీకి బీజేపీ నేత మద్దతు.. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై హైకోర్టులో కేసు



**తిరుపతి:**ప్రతిపక్ష వైసీపీకి బీజేపీ జాతీయ నేత మద్దతు అనూహ్యంగా లభించింది. వైసీపీ అడుగుతున్న ప్రతిపక్ష హొదా సహా, ఆ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నిక వరకు బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి వెన్నుదన్నుగా నిలిచి అందరికీ షాక్ ఇచ్చారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా దాడులు జరగడం దురదృష్టకరమని వ్యాఖ్యానించిన సుబ్రహ్మణ్యస్వామి ఈ విషయంపై హైకోర్టులో కేసు వేశారు.ఏపీలో బీజేపీ అధికార పార్టీ.. వైసీపీ ప్రతిపక్షం.. అయితే బీజేపీ జాతీయ నేత సుబ్రహ్మణ్యస్వామి మాత్రం వైసీపీపై సానుభూతి చూపుతున్నారు. గతంలో కూడా వైసీపీ నేతలతో క్లోజ్ గా మూవ్ అయిన సుబ్రహ్మణ్యస్వామి తాజా వైఖరి చర్చనీయాంశంగా మారింది. తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో హింస జరిగిందని ఏపీ హైకోర్టులో సుబ్రహ్మణ్యస్వామి పిల్ వేశారు. చాలా మందిని భయపెట్టి దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. తాను పిల్ వేసిన తర్వాత తిరుపతి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయంపై కోర్టు చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా దాడుల సంస్కృతి చట్టంగా మారిపోతుందని ఆందోళన వెలిబుచ్చారు. మంచి విషయాలపై ఎవరు మాట్లాడినా పార్టీలకు అతీతంగా అంగీకరించాలని, తాను తీసుకునే నిర్ణయాలను తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని వ్యాఖ్యానించారు.ఇక అసెంబ్లీలో తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా, వైసీపీకి ప్రతిపక్ష హొదా ఇవ్వాల్సిందేనని సుబ్రహ్మణ్యస్వామి అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షంలో ఒక్కటే పార్టీ ఉంది కనుక ప్రతిపక్ష హొదా ఇవ్వడంలో తప్పులేదని చెప్పారు. మరోవైపు తిరుపతి లడ్డూ అంశం ముగిసిపోయిందని, కల్తీ జరగకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. తిరుపతి లడ్డూపై అసత్యాలు ప్రచారం చేయడం కూడా పెద్ద తప్పే అవుతుందన్నారు. తిరుపతి లడ్డూను కల్తీ చేయాలని నిజమైన భక్తులు ఎవరూ అనుకోరని ఆయన వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో వైసీపీ పోరాడుతున్న రాజకీయ అంశాలపై బీజేపీ నేత హొదాలో సుబ్రహ్మణ్యస్వామి మద్దతు ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. వృత్తిరీత్యా న్యాయవాది అయిన సుబ్రహ్మణ్యస్వామి గతంలో కూడా వైసీపీ తరపున వాదించారు. అయితే ఆయన న్యాయవాదిగా ఎవరి పక్షాన అయినా ఏ విషయంలో అయినా వాదించవచ్చునని, కానీ, బీజేపీలో ఉంటూ ప్రతిపక్షానికి మద్దతు తెలపడంపై కాషాయ పార్టీ పెద్దలకు ఫిర్యాదులు వెళుతున్నాయి.

# పోలింగ్‌కు ఒక రోజు ముందు నిర్ణయం.. ఇదేంటి చిన్నమ్మా?!

**గుంటూరు:**కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటున్న బీజేపీ తీసుకునే నిర్ణయాలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. విషయం ఏదైనా స్పందించే వ్యవహారంలో మాత్రం చాలా ఆచితూచి వ్యవహరి స్తున్నామని చెబుతున్నా.. అప్పటికే చేతులు కాలిపోయాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ నాయకులు వ్యవహ రిస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. తాజాగా రాష్ట్రంలో గ్రాడ్యు యేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి.దీనికి సంబంధించిన ఎన్నికలు ఈ నెల 27న అంటే.. మరో ఒక్క రోజులోనే జరగనున్నాయి. ఈ నేపథ్యం లో తాజాగా బీజేపీ ఏపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి.. ఓ ప్రకటన చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం నుంచి కూటమి పార్టీ లు బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె బీజేపీ ఓటర్లకు పిలుపునిచ్చారు. వాస్తవానికి గత నెల



రోజుల నుంచి కూడా చంద్రబాబు అలెర్ట్ అయినా.. బీజేపీ పట్టించుకోలేదు.ఇక, ఇప్పుడు మాత్రం చిన్నమ్మ ముందుకు వచ్చి.. పట్టభద్రులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం మండలిలో గళం విప్పగల అనుభవజ్ఞులైన నాయకులు రాజేంద్ర ప్రసాద్..గత ప్రభుత్వం నిరిద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని పరిస్థితి చూసామని.. పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కల్పన కు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పట్టభద్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించి తమ హక్కుల సాధన కు బాటలు వేసుకోవాలని సూచించారు.
ఇక, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విషయాన్ని ఆమె అసలు పట్టించుకోలేదు. మరోవైపు.. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మకు టీడీపీ మద్దతు ప్రకటిస్తే.. అక్కడ బీజేపీ మరో నాయకుడికి మద్దతు ఇచ్చింది. ఈ పరిణామాలపై చిన్నమ్మ స్పందించలేదు. పైగా ఎన్నికలకు 24 గంటల ముందు స్పందించడం ఏంటన్నది మరో ప్రశ్న. ఏదేమైనా.. బీజేపీ వ్యవహారం ఈ విషయంలో విమర్శలకు తావిస్తోంది.

## కష్టంగా రెస్క్యూ ఆపరేషన్ తాజా పరిస్థితి ఇలా!



**శ్రీశైలం :**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాద ఘటనలో ఇప్పటివరకు ఎనిమిది మంది ఆచూకీ లేదు. వారి ఆచూకీ కనిపె ట్టడం కోసం తీవ్ర ప్రయత్నాలు జరు గుతు న్నప్పటికీ ఫలితం మాత్రం ఇప్పటివరకు శూన్యమే. ఈ ఘటన జరిగి మూడు రోజు లకు పైగా కావడంతో వారు సజీవంగా ఉన్నారా లేదా అన్నది కూడా అనుమా నంగానే ఉంది. అయితే తెలంగాణ రాష్ట్ర మంత్రులు వారు సజీవంగా ఉండడం అనుమానమేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే ఇప్పటికే ఆర్మీ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, అలాగే ర్యాట్ హోల్ మైనర్లు కూడా రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఘటనస్థలి వద్ద నలుగురు మంత్రుల పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇక టన్నెల్లో చిక్కుకుపోయిన ఎనిమిది మంది 14వ కిలోమీటర్ వద్ద ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు.పూడికతో పుష్ కెమెరా టీంలు వైఫల్యంవారిని కనిపెట్టడానికి ఎండోస్కోపిక్ రోబోటిక్ పుష్ కెమెరాలు తీసుకువెళ్లిన పూడిక కారణంగా ప్రయోజనం కనిపించడం లేదని చెబుతున్నారు. లోపల బోరింగ్ మిషన్ దెబ్బ తినడంతో పుష్ కెమెరా టీంలు ముందుకు వెళ్లలేక అక్కడే ఆగిపోయిన పరిస్థితి ఉంది. నాగర్ కర్నూల్ జిల్లాలో %వాాదీజ% సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ, నౌకాదళం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు గత మూడు రోజులుగా ఉమ్మడి బృందంగా ఏర్పడి సహాయక చర్యలు ముమ్మరం చేసింది.సొరంగంలో పెరుగుతున్న బురద ప్రవాహంతో సహాయక చర్యలకు ఆటంకంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో సొరంగంలో చిక్కుకున్న ఇంజినీర్లు, కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సైన్యం, నౌకాదళం సహా ఇతర సహాయక బృందాలు అహర్నిశలు శ్రమిస్తున్నాయి. సొరంగంలో పెరుగుతున్న బురద ప్రవాహంతో సహయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. పైకప్పు పూర్తిగా విరిగిపడటంతో డ్రిల్లింగ్ చేసే టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.ఎన్‌జీఆర్ఐ, జియోలాజికల్ సర్వే నిపుణులను రప్పిస్తున్న అధికారులుటన్నెల్ బోరింగ్ మెషిన్‌ను తొలగిస్తే పైకప్పు మరింత కూలే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో అక్కడి పరిస్థితులను అంచనా వేసేందుకు ఎన్‌జీఆర్ఐ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి నిపుణులను రప్పిస్తున్నారు.సొరంగం నుంచి వస్తున్న బురద నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఊటల ద్వారా ఏర్పడిన నీటిని భారీ మోటర్లతో పంపింగ్ చేసున్నారు.


## గుండెపోటుకు రూ. 45 వేల ఇంజెక్షన్.. ఇక్కడ పూర్తి ఉచితం..!



**నిజామాబాద్ :**ఒకప్పుడు 50- 60 సంవత్సరాలు దాటితే కనిపించే గుండె జబ్బులు వచ్చేవి. కానీ ఈరోజుల్లో చిన్నా పెద్దా తేడాలేకుండా.. వయసుతో సంబంధం లేకుండా వస్తు న్నాయి. గుండె పోటుతో చిన్న వయసులోనే అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందుకు.. జీవనశైలి, మారుతున్న ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే గుండెపోటుకు గురైనవారికి ఇచ్చే టెనెక్టిప్లెస్ అనే సూది మందు ధర మార్కెట్ లో రూ. 45 వేలు ఉంది. అయితే ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మందు ఉచితంగా లభ్యం అవుతోంది. అయితే అవగాహన లోపంతో రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు.టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్ ఎలా ఇస్తారు..?ముందుగా ట్రైకాగ్ ఈసీజీ యంత్రం సాయంతో రోగికి పరీక్షలు నిర్వహిస్తారు. ఆ తర్వాత వైద్యుల ప్రొటోకాల్ నిబంధనలకు అనుగుణంగా రోగికి టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్ ఇస్తారు. ఈ సూది మందును ఇంజక్షన్, సెలైన్ రూపంలో రెండు రకాలుగా అందిస్తారు. దీనివల్ల గుండెపోటు వచ్చిన వారికి రక్తం గడ్డకట్టకుండా చేస్తుంది. ఇది గుండెలో రంధ్రాలను శుభ్రం చేస్తుంది. అలాగే రక్తం సరఫరా చేసేందుకు సహాయపడే రక్తనాళాలు కుచించుకుపోకుండా చేస్తుంది. ప్రాథమికంగా కోలుకున్న రోగికి మెరుగైన చికిత్స అందించేందుకు వీలవుతుంది.నిజామాబాద్, కామారెడ్డి జనరల్ ఆసుపత్రుల్లో ఈ ఇంజెక్షన్ ఉచితంగా లభ్యం అవుతుంది. నిజామాబాద్ జిల్లాలో ఏడాదిలో 118 మంది హృద్రోగులకు టెనెక్టిప్లెస్ సూది మందు ఇచ్చారు. ప్రతినెలా ఆరు నుంచి ఏడుగురికి ఉచితంగా మందును అందిస్తున్నారు. ట్రైకాగ్ ఈసీజీ రిపోర్టును హైదరాబాద్‌లోని స్టెమీ ప్రోగ్రాం కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో నిమిషాల వ్యవధిలోనే గుండెపోటు తీవ్రతను తెలుసుకోవచ్చు. దీని ఆధారంగానే సూది మందును ఇస్తున్నారు.కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఇది అందుబాటులో ఉన్నా, అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఈ సదుపాయాన్ని వినియోగించుకోవడం లేదు. ఈ ఇంజెక్షన్ గుండె సంబంధిత వైద్యులు లేకపోయినా.. జనరల్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో దీనిని రోగులకు ఇవ్వవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో ఒక్కరోజే లక్ష కొత్త రేషన్ కార్డులు ముహూర్తం ఖరార్

**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం- కొత్త రేషన్ కార్డులను జారీ చేసే దిశగా నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ శుభవార్త వినిపించింది. ఒకే రోజున లక్ష కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనుంది. దీనికి ముహూర్తం కూడా ఖరారు చేసింది.కొత్త రేషన్ కార్డులను జారీ చేయడానికి ఉద్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను రేవంత్ సర్కార్ ఇదివరకే విడుదల చేసిన విషయం తెలిసిందే. రేషన్ కార్డులపై చాలాకాలంగా అపరిష్కృతంగా ఉంటూ వస్తోన్న విజ్ఞప్తులను పరిష్కరించే దిశగా ముందడుగు వేసింది తెలంగాణ ప్రభుత్వం. సంక్రాంతి పండగను పురస్కరించుకుని దీన్ని ప్రభుత్వం విడుదల చేసింది.కుల గణన సర్వే ఆధారంగా




తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి జిల్లా కలెక్టర్లు/గ్రేటర్ హైదరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్‌కు పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీఓ/ పట్టణ స్థాయి లో మున్సిపల్ కమిషనర్‌కు ఈ జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది.శని దయతో మహా శివరాత్రి నుండి వీరికి శని దోషం నుండి విముక్తి!జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామ సభ, వార్డు సభల్లో ప్రదర్శిస్తారు. అందులో పొందుపరిచిన వివరాలను చదివి వినిపిస్తారు. దీనిపై చర్చించిన తరువాత ఆమోదిస్తారు.గ్రామ లేదా వార్డు సభల్లో ఆమోదం పొందిన లబ్దిదారుల అర్హత జాబితాను మండలం/మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్/జీహెచ్ఎంసీ కమిషనర్ లాగిన్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ జాబితా పట్ల జిల్లా కలెక్టర్/జీహెచ్ఎంసీ కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేస్తే పౌర సరఫరాల శాఖ కమిషనర్ లాగిన్‌కు పంపిస్తారు.దీని ఆధారంగానే పౌర సరఫరాల శాఖ కమిషనర్ కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తారు. అర్హత కలిగిన వ్యక్తికి ఒకే ఒక్క రేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకుంటారు అధికారులు. రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు, తొలగింపు చర్యలను సంబంధిత అధికారులు చేపడతారు. ఇందులో భాగంగా కిందటి నెల 26వ తేదీన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు కూడా. 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చారు.మరో విడతలో భాగంగా హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల రేషన్

# చంద్రబాబు ఇంటిపై దాడి కేసు-దేవినేని, జోగి రమేశ్ బెయిల్ పై సుప్రీం కీలక నిర్ణయం..!



**అమరావతి :**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు దేవినేని అవినాష్, జోగి రమేశ్ విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లారు. టీడీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వీరు చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించారు.అయితే పోలీసులు సకా లంలో స్పందించి వీరిని అడ్డుకున్నారు. ఈ కేసులో వీరిని అరెస్టు చేసేందుకు కూటమి సర్కార్ ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.వైసీపీ హయాంలో చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించిన వ్యవహారంలో కూటమి ప్రభుత్వం 20 మందికి పైగా కేసులు నమోదు చేసింది. వీరిలో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, మాజీ మంత్రి జోగి రమేష్ ఉన్నారు. అయితే చంద్రబాబు ఇంటిపై దాడి చేసే నాటికి జోగి రమేష్ కేవలం ఎమ్మెల్యేగానే ఉన్నారు. ఈ కేసులో వీరిని ఇప్పటికే పోలీసులు పలుమార్లు విచారించారు. అయితే అరెస్టు చేయకుండా గతంలో కోర్టు ఆదేశాలు ఇచ్చింది.ఈ ఆదేశాల గడువు ముగిసిపోవడంతో తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దేవినేని అవినాష్,
జోగి రమేష్ సహా 20 మంది స్ప్రుెకోర్టును ఆశ్రయించారు. దీంతో కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వీరికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో వీరందరికీ ఊరట లభించినట్లయింది. అయితే వీరిని దేశం విడిచి వెళ్లొద్దని, పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని కోర్టు ఆంక్షలు విధించింది. మరోవైపు ఈ కేసులో మూడేళ్లుగా దర్యాప్తు ముందుకు సాగకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

# గోవిందుడి నామస్మరణతో పులకించిన తిరుపతి



**తిరుమల:**కలియుగ వైకుంఠంలా అలరారుతున్న తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. సోమ వారం నాడు 66,764 మంది భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. వారిలో 23,504 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.14 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో నాలుగు కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్టుమెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.మరోవంక-శ్రీనివాసమంగాపురంలో వెలిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నేడు ఎనిమిదో రోజు. ఈ ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు రథాన్ని అధిరోహించారు. భక్తులను కటాక్షించారు. అత్యంత వేడుకగా ఈ రథోత్సవం సాగింది.ఈ ఉదయం 8:40 నుండి 9:40 నిమిషాల వరకు శ్రీ భూసమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది.భక్తులు కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి రథాన్ని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథస్తుడైన మాధవుడిని దర్శిస్తే పునర్జన్మ ఉండదని అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ సాయంత్రం 7 నుండి రాత్రి 8 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.


# ఏపీలో భక్తులపై ఏనుగుల పంజా-ముగ్గురి మృతి, మరో ఇద్దరు-10 లక్షల ఎక్స్ గ్రేషియా.!

**అన్నమయ్య :**ఏపీలోని అన్నమయ్య జిల్లాలో పెనువిషాదం చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాల కోన వద్ద ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. వరాత్రి సందర్భంగా ఆలయానికి వెళ్తున్న భక్తులపై ఏనుగులు ఒక్కసారిగా విరుచుకుపడ్డాయి. దీంతో భక్తులు తప్పించుకునే పరిస్థితి లేకపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు సహా పలువురు మంత్రులు సంతాపం తెలిపారు.అన్నమయ్య జిల్లాలోని ఓబులవారిపల్లి మండలం గుండాలకోనలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. రేపు శివరాత్రి కావడంతో భక్తులు గుండాలకోన ఆలయ దర్శనానికి వెళు తుండగా మార్గమధ్యలో ఏనుగులు వారిపై దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే



ప్రాణాలు కోల్పోయారు. గాయాల పాలైన మరో ఇద్దరిని రైల్వేకోడూరు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతులు వై.కోట వాసులుగా తెలుస్తోంది. అటవీ మార్గం కావడంతో సహాయక చర్యలు ఆలస్యం అవుతున్నట్లు సమాచారం.మరోవైపు అన్న మయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల దాడిలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో మరికొందరు గాయపడిన ఘటనపై సిఎం విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సిఎం అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సిఎం ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో ఏనుగుల దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, అటవీ మంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
మృతుల కుటుంబాలకు 10 లక్షలు, గాయపడ్డ వారికి 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అటవీ ప్రాంతాల్లో ఆలయాల దర్శనానికి వచ్చే భక్తులకు తగిన భద్రత కల్పించాలని అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు అన్నమయ్య జిల్లాలో ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తుల మృతిపై జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రకటించారు.

# ఏపీలో పవర్ కట్స్- ఉక్కపోతకు రెడీ



**అమరావతి :**ఏపీలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రత రికార్డు స్థాయికి చేరుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే చోటు చేసుకుం టోన్న విద్యుత్ కోతలు దీనికి తోడవుతోన్నాయి. ఫలితంగా ఉక్కపోతకు గురి అవుతున్నారు జనం.ఈ నెల మొదటి వారం నుంచే రాష్ట్రవా ్యప్తంగా అనేక ప్రాంతాలు పగటి ఉష్ణోగ్రత చుక్క లు చూపిస్తూ వస్తోన్న విషయం తెలిసిందే. నడివేసవి నాటి వాతావరణాన్ని తలపిస్తోంది. ఫిబ్రవరి తొలి అర్ధభాగంలోనే రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 35 డిగ్రీలుగా నమోదవుతోందంటే.. మున్ముందు ఎలాంటి పరిస్థితులు ఎదురు కానున్నాయనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు.వచ్చే నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా ఉండే అవకాశం ఉందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఏప్రిల్- మే నెలల్లో పగటి ఉష్ణోగ్రత గరిష్ఠంగా 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉండే అవకాశాలు లేకపోలేదు.ఈ నెల 14వ తేదీన కోస్తా, రాయలసీమ జిల్లాల్లో దాదాపుగా 10కి పైగా వేర్వేరు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదు కావడం.. వచ్చే వేసవి తీవ్రత ఎలా ఉండబోతోందనే విషయాన్ని రుచి చూపించినట్టయింది. కోస్తా జిల్లాల్లో గాలిలో తేమశాతం 45 నుంచి 70 శాతం వరకు ఉండగా.. ఈ సంఖ్య రాయలసీమలో 25 నుంచి 45 శాతంగా రికార్డయింది.పొడి వాతావరణం కారణంగా ఎండ తీవ్రత అధికంగా వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.

# వరుస ఎదురుదెబ్బల నడుమ వైసీపీకి భారీ ఊరట : రెండు కేసుల్లో 20 మందికి బెయిల్



**ఎన్టీఆర్ జిల్లా:**దెబ్బ మీద దెబ్బ తింటూ కోర్టులు, పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న వైసీపీ నేతలకు ఈ రోజు ఊరట దక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇళ్లు, టీడీపీ కార్యాలయంపై దాడి కేసుల్లో నిందితులుగా ఉన్న వైసీపీ కీలక నేతలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ పొందిన నిందితులు ఎవరూ దేశం విడిచి వెళ్లకూడదని ఆంక్షలు విధించింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం, టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసుల్లో నిందితులు దాఖలుచేసుకున్న బెయిల్ పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. మాజీ మంత్రి జోగి రమేశ్ తోపాటు వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాశ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, సీనియర్ నేత తలశిల రఘురాంతోపాటు మొత్తం 20 మందికి బెయిల్ మంజూరు చేసింది.నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తు బెయిల్ కోరలేదని, ప్రభుత్వం మారిన వెంటనే కోర్టు మెట్లు ఎక్కారంటూ ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు నివేదించారు. తాము తప్పు చేశామని తెలిసినా నిందితులు ప్రభుత్వం మారిన వెంటనే కోర్టును ఆశ్రయించారని న్యాయవాది తెలిపారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై దాడి చేశారు. తిరిగి ఆయనపై ఎదురు కేసు పెట్టించారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో దేవినేని అవినాశ్ ప్రధాన సూత్రధారి, పాత్రధారి, ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టు దృష్టి తీసుకువెళ్లారు.అయితే ప్రభుత్వ న్యాయవాది వాదనలను విన్న సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "మూడేళ్లుగా దర్యాప్తు జరగకుండా తాత్సారం చేశార. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పూర్తిగా ఉల్లంఘించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖ లుచ ేశారు. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించడంలేదు. జోగి రమేశ్, దేవినేని అవి నాశ్ దేశం విడిచి వెళ్లొద్దు. వీరిద్దరూ దర్యాప్తునకు ఆదేశించింది.

# మైనర్ ను ఇద్దరు పిల్లల తల్లిని చేసి..వీడి ముదురు తెలివికి షాక్ తినాల్సిందే

**పల్నాడు జిల్లా :**ఒక సాదాసీదా వ్యక్తికి క్రిమినల్ మైండ్ సెట్ ఉంటే ఎలా ఉంటుందన్న దానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తాడు వీడు. తప్పు మీద తప్పు చేస్తూ.. చేయకూడని దారుణాలకు పాల్పడుతూ.. తాను మాత్రం మంచోడి మాదిరి.. బాధితుడిగా బిల్డప్ ఇచ్చే ఇతగాడి తీరుకు షాక్ తినాల్సిందే. తాను తప్పించి.. ఇంకెవరూ అక్కర్లేదన్నట్లుగా ఉండే వీడి మైండ్ సెట్ చూసినప్పుడు.. ఇలాంటి తేడాగాళ్లు సినిమాల్లోని విలన్లకు మించినట్లుగా ఉంటారు. ఇంతకూ వీడెవడు? ఎక్కడివాడు? వీడు చేసిన అరాచకాలేంటి? అన్న వివరాల్లోకి వెళితే..
పల్నాడు జిల్లా రొంపిచర్లకు చెందిన 31 ఏళ్ల నాగరాజుకు భార్య.. ఇద్దరు పిల్లలు. 2017లో తన ఇంటికి దగ్గర్లో ఉండే 13 ఏళ్ల బాలిక మీద వీడి కన్ను పడింది. ఆమెకు మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. ఇద్దరు పిల్లలకు తల్లిని చేశాడు. ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పి వారిని దత్తత పేరుతో అమ్ముకొని వదిలించుకున్నాడు. నంద్యాల లోని ఒక రైల్వే కాంట్రాక్టర్ వద్ద కూలీగా పని చేస్తూ.. తప్పుడు పనుల్ని ఒకటి తర్వాత ఒకటి చొప్పున చేసుకుంటూ పోయేటోడు.అయితే.. తన కుమార్తె కనిపించటం లేదంటూ రొంపిచర్ల పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్



కేసు పెట్టింది మైనర్ బాలిక తల్లి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సదరు బాలిక నంద్యాలలో ఉన్నట్లుగా గుర్తించారు. ఆమెకు కౌన్సెలింగ్ ఇవ్వగా.. ఎక్కడ తనపై కేసు పెడతారన్న భయంతో బాలికను పెళ్లి చేసుకుంటుననట్లుగా చెప్పి మెడలో తాళి కట్టాడు. అయితే.. నాగరాజుకు గతంలోనే పెళ్లై.. ఇద్దరు పిల్లలు ఉన్న విషయం ఆలస్యంగా తెలుసకున్న బాలిక.. ఊరి పెద్దల ముందు పంచాయితీ పెట్టింది. నాగరాజుకు దూరంగా తల్లి వద్ద ఉంటోంది.అప్పటికైనా తాను చేసిన తప్పుల్ని గుర్తించి.. చెంపలేసుకొని బతికితే మరోలా ఉండేది. కానీ.. ఇతగాడు అలా చేయలేదు సరికదా.. బాలికను తన దగ్గరకు రప్పించుకోవటానికి ఒక దుర్మార్గమైన ప్లాన్ వేసాడు. బాలిక మీదా.. ఆమె కుటుంబం మీదా తప్పుడు ప్రచారం చేయటం మొదలుపెట్టాడు. రైల్లో బోగీలపై ఆమె ఫోన్ నెంబరు రాసి..అమ్మాయిలు కావాలంటే సంప్రదించాల్సిందిగా రాశాడు. ఇంకోవైపు తన పిల్లల్ని బాలిక తల్లిదండ్రులు వేరే వారికి అమ్మినట్లుగా మచిలీపట్నం పోలీస్ స్టేషన్ తో పాటు శిశుసంక్షేమ శాఖలో తప్పుడు కంప్లైంట్ ఇచ్చాడు.గతంలో ఒక శిశువును మచిలీపట్నంలో అమ్మిన నాగరాజు.. తెలివిగా అక్కడే కేసు పెట్టాడు. ఈ వ్యవహారాలన్ని పోలీసుల ముందుకు వెళ్లటంతో అతడి దుర్మార్గాలన్నీ బయటకు వచ్చాయి. తాజాగా అతడి మీద రెండు కేసుల్ని నమోదు చేసారు. మరోవైపు నాగరాజు మీద కఠిన చర్యలు తీసుకోవాలంటూ బాధితురాలు సీడబ్ల్యూసీ సభ్యులకు ఫిర్యాదు చేసింది. దీంతో.. కేసును విజయవాడ మహిళా పోలీస స్టేషన్ కు బదిలీ చేశారు. నాగరాజు ప్రదర్శించిన ముదురు తెలివి పోలీసుల్ని సైతం విస్మయానికి గురి చేసింది.

# ట్రావెల్ ఏజెంట్లపై చర్యల కత్తి దూసిన పంజాబ్ సర్కారు



**అమెరికా:**తప్పు జరిగిందని.. తప్పు చేశారంటూ శిక్షలు వేయటం మంచిదే. కానీ.. సదరు తప్పులకు కారణమైనోళ్లను.. తప్పులు చేసేలా ప్రో త్సహించే వారిని కూడా వదలకూడదు కదా? నిజానికి తప్పు డు పనులు చేసేందుకు పోత్సహించే వారి విషయంలో ఎప్పుడైతే చట్టాలు.. ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తాయో.. తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా పోతుంది. ఒకవేళ.. ఎవరైనా తప్పు చేయాలన్న మైండ్ సెట్ లో ఉన్ననప్పికి వారికి సహకారం అందించే వారు ఉండరు. ధనార్జన కోసం విదేశాలకు తప్పుడు మార్గాల్లో పంపుతామని కబుర్లు చెప్పి.. అడ్డంగా బుక్ చేసే ట్రావెల్ ఏజెంట్లపై అటు అగ్రరాజ్యం కానీ.. ఇటు బాధితుల దేశాలకు సంబంధించిన కానీ చర్యలు తీసుకున్నది కనిపించదు.ఆ లోటు తీరేలా పంజాబ్ ప్రభుత్వం నడుం బిగించింది. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా అమెరికాకు వెళ్లిన పలువురిని ఆ దేశం బహిష్కరించటమే కాదు.. గొలుసులతో బంధించి మరీ స్వదేశానికి పంపుతున్న వైనం తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటివరకు 300 మంది భారతీయుల్ని అమెరికా తిరిగి పంపటం తెలిసిందే. వీరంతా ట్రావెల్ ఏజెంట్ల చేతిలో మోసపోయినట్లుగా వాపోతున్నారు. ఆస్తుల్ని అమ్ముకొని.. భారీగా అప్పులు చేసి మరీ అమెరికాకు ప్రయాణమయ్యారు. తమకు తప్పుడు మాటలు చెప్పి మోసం చేసినట్లుగా బాధితులు వాపోతున్నారు.ఈ నేపథ్యంలో పంజాబ్ ప్రభుత్వం రియాక్టు అయ్యింది. అక్రమ మార్గాల్లో విదేశాలకు తరలించే ఏజెంట్ల మీద కొరడా ఝుళిపించింది. అమృత్ సర్ లో దాదాపు నలభై మంది ట్రావెల్ ఏజెంట్ల లైసెన్సుల్ని రద్దు చేసింది. ఇటీవల అమెరికా తిప్పి పంపిన భారతీయుల్లో ఎక్కువమందిని ఈ ఏజెంట్లే అగ్రరాజ్యానికి తప్పుడు పద్ధతుల్లో పంపినట్లుగా అక్కడి ప్రభుత్వం గుర్తించింది. వీరితో పాటు లైసెన్సుల్ని రెన్యువల్ చేసుకోని 271 మందికి పంజాబ్ పోలీసులు నోటీసులు పంపారు. అక్రమ పద్ధతిలో అమెరికాకు వెళ్లి.. తిరిగి వచ్చిన భారతీయుల్లో అత్యధికులు పంజాబ్ కు చెందిన వారే కావటంతో.. అక్కడి ప్రభుత్వం ఈ దిశగా చర్యలు షురూ చేసింది. ఇదే సమయంలో.. తమ దేశాలకు అక్రమ పద్ధతిలో విదేశీయుల్ని డంప్ చేసే వ్యవస్థల్ని గుర్తించి.. వారిపైనా అగ్రరాజ్యం చర్యలు తీసుకుంటే కొంత మార్పు ఉంటుందన్న మాట వినిపిస్తోంది.

# జగన్ పై స్పీకర్ అయ్యన్న సీరియస్.. నియంత్రించాల్సింది పోయి నవ్వుతారా?

**అమరావతి :**మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్ పై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు అనుసరించిన తీరును స్పీకర్ తప్పుబట్టారు. తమ పార్టీ సభ్యులను నియంత్రించాల్సిన వైసీఎల్పీ లీడర్ జగన్ నవ్వడమేంటని ఆయన నిలదీశారు.అసెంబ్లీ రెండో రోజు సమావేశం ప్రారంభమైన వెంటనే స్పీకర్ ప్రారంభోపన్యాసం చేశారు. తొలి రోజు సమావేశాల్లో గవర్నర్ నజీర్ ప్రసంగిస్తుండగా, వైసీపీ సభ్యులు రచ్చ చేయడం సరికాదంటూ ఆక్షేపించారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరచి ప్రవర్తించారని జగన్ ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యులను నియంత్రించాల్సింది పోయి నవ్వుతారా? అని ప్రశ్నించారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగకూడదని కోరారు.ఇక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయ సభల సంయుక్త సమావేశానికి వైసీపీ హాజరైన విషయం తెలిసిందే. గవర్నర్ ప్రసంగిస్తుండగా,



తమకు ప్రతపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. కొద్దిసేపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేయగా, ఆ పార్టీ ఫ్లోర్ లీడర్లు జగన్, బొత్స తమ సీట్ల నుంచి నిల్చొని నిరసనకు దిగారు. ఇలా గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం కరెక్టు కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైసీపీపై మండిపడుతున్నారు.కాగా, జగన్ కుటుంబానికి చెందిన సాక్షి పత్రికపై సభా హక్కుల నోటీసును జారీ చేయాలని స్పీకర్ ఆదేశించారు. సభా హక్కుల కమిటీకి
ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండానే రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య సభలో ప్రస్తావించారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి స్పందనగా స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

## జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు





**తేదీ, ఫిబ్రవరి 25, నిర్మల్:-**పట్టణంలోని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపా లిటీలలో వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన పన్ను వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మొత్తంలో పన్నులు కట్టకుండా ఉన్న వారి జాబితాను సిద్ధం చేసి, అందులోని మొదటి వంద మందికి రెడ్ నోటీసులను జారీ చేయాలన్నారు. ఇప్పటివరకు రెడ్ నోటీసులు జారీ చేసిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు






**తేదీ, ఫిబ్రవరి 25, 2025**

**నిర్మల్:-**పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ అభిలాష్ అభినవ్. సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వీధి కుక్కల వల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుటున్నందున వాటి నియంత్రణకు మున్సిపల్, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి, వాటిని పునరావాసకేంద్రాలకు తరలించి, జనాభా నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించాలని, అనంతరం వాటిని జనావాసాలకు దూరంగా రిజర్వు ఫారెస్ట్ లలో విడిచిపెట్టాలని సూచించారు. వీధి కుక్కల పట్టివేతకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కుక్క కాట్లకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితులకు వ్యాక్సిన్లు వేసి, మెరుగైన చికిత్సలను అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంబంధిత వ్యాక్సిన్ లను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలెవరు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీరు దొరకక కుక్కలు మరింత ఆగ్రహంతో ఉంటాయని, వాటికి పలు ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఈఈ పిఆర్ టి.శంకరయ్య, పశుసంవర్ధక అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవిదాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి కి పాల్పడుతున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ బి శైలజను తక్షణమే సస్పెండ్ చేయాలి



**నారాయణపేట జిల్లా :**అవినీతి కి పాల్పడుతున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ బి శైలజను తక్షణమే సస్పెండ్ చేయాలి.వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్ .గత 14 సంవత్సరాల నుండి వివిధ హెూదాల్లో పని చేస్తూ దివ్యాంగుల సంక్షేమ శాఖను విస్మరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ కి శైలజ తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేసి ఆమె నుండి అవినీతికి పాల్పడిన దాదాపు 40 కోట్ల రూపాయలు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళ వారం ఉట్కూరులో ఏర్పాటు చేసిన విలేఖ సమావేశంలో నాగేష్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి అనేక కులాలు, మతాలు జాతులలో వెనుకబడిన జాతి ఏదైనా ఉంది అంటే అది ఒక వికాలంగా జాతి మాత్రమే కాళ్లు కళ్ళు చేతులు లేక అన్నము రామచంద్ర అంటున్న మా కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన అరకొర నిధులు కూడా దాదాపు 40 కోట్ల పైగా అవినీతి జరగడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అవినీతి వెనుక గత పాలకుల హస్తం కూడా ఉందని ఈమెను అరెస్టు చేస్తే అందరూ బయటకు వస్తారని అన్నారు.గతంలో దాదాపు 45 వేల మోటార్ సైకిల్ కొనుగోలు కొనుగోలు చేస్తే అవి ఎవరికి ఇచ్చిన లబ్ధిదారుల వివరాలు కూడా వెబ్సైట్లో పెట్టకపోవడం చూస్తే ఇది అవినీతికి పాల్పడినట్లేనని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ శాఖకు సంబంధించిన ఫైల్స్ అన్ని దాదాపు 90% వరకు మాయం చేసిన ఘనత శైలజ కే దక్కుతుందని అన్నారు ముత్తినేని వీరయ్య గారి చెప్పడం వెనుక నిజం ఉందని అన్నారు. కావున ఈమె తక్షణమే అరెస్టు చేసి ఈమె స్థానంలో నూతనంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్ నియమించి ఇప్పటికైనా మా సంక్షేమ శాఖలో అసలైన దివ్యాంగులకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు

## నేడు కొత్తపల్లి మండలంలో పట్నం నరేందర్ రెడ్డి పర్యటన



**మద్దూరు, (ఫిబ్రవరి 25) :** కొత్తపల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ధ్వజస్తంభం, గణపతి పూజా కార్యక్రమానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యేశ్రీ పట్నం నరేందర్ రెడ్డి ఉదయం 10:30 గంటలకు విచ్చేయుచున్నట్లు బిఆర్ఎస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఉత్తరాస్ పల్లి ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే**



**షాద్ నగర్ ఫిబ్రవరి25:**రంగారెడ్డి జిల్లా కొదుర్గు మండలంలోని ఉత్తరాస్ పల్లి గ్రామంలో నిర్వహించిన ఉత్తరాస్ పల్లి ప్రీమియర్ లీగ్ ముగింపు సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొందుర్గ్ మండలానికి క్రీడల పరంగా ఉజ్వల భవిషత్తు ఉందని తెలిపారు.అతి త్వరలో కొందుర్గ్ లో నిర్మించే మినీ స్టేడియం కి పరిపాలన అనుమతులు వచ్చినట్టు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రభుత్వం ప్రారంభించబోతుందని తెలియజేశారు.తద్వారా ప్రపంచ స్థాయిలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును సాధించి పెట్టడమే లక్ష్యంగా క్రీడాకారులను సన్నద్ధం చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి, క్రీడాకారుడు ఏదైనా ఒక క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని సాధించి ఆ క్రీడల్లో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే మంచి పేరుతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడవచ్చు అని తెలిపారు. ఈ ప్రీమియం ప్రీమియర్ లీగ్ లో కొందుర్గ్ గ్రామ జట్టు విజేతగా నిలవగా, ఉత్తరాస్ పల్లి జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామస్తులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం.

పుచ్చకాయలో పోషక విలువలు:పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని



పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు:మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.గ్లైసెమిక్ సూచిక:గ్లైసెమిక్ సూచిక అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి.

## జామపండుతో ఆరోగ్య అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!

మన ఆరోగ్యాన్ని కాపాడడానికి పండ్లు ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి పండ్లలో జామపండు ఒకటి. జామ పండులో ఆరోగ్యానికి దోహదం చేసే పోషకాలు చాలానే ఉన్నాయి . జామ పండులో ఉండే పోషకాలు మనలను అనేక రకాల జబ్బుల నుండి కాపాడతాయి. జామపండు మనకు ఇచ్చే ఆరోగ్య రహస్యాలు తెలిస్తే తినకుండా కచ్చితంగా ఉండరు.జామ పండులో ఫుల్ పోషకాలుజామ పండులో విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ కే, కేలరీలు, పొటాషియం, కార్బోహైడ్రేడ్లు, డైటరీ ఫైబర్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ క్యాలరీలు, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ కారణంగా వీటిని ప్రతి రోజు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామ పండు తినడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.జామపండు తినటం కారణంగా శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. ఇక మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామపండు ఒక అద్భుత ఫలమని చెప్పాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు జామ పండ్లను ప్రతిరోజు తినొచ్చు. దీనిలో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్, అలాగే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కారణంగా ఇది డయాబెటిస్ బాధితులకు ఒక



మంచి పండుగా చెప్పొచ్చు.జామపండు మనలను అంటువ్యాధుల బారినుండి కాపాడుతుంది.జామపండుతో రక్తపోటుకు చెక్జామ పండులో ఉండే పొటాషియం, సోడియం కారణంగా ఇది అధిక రక్తపోటును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. జామ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జామపండు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచేందుకు సహాయపడుతుంది. జామ పండులో తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల ఇది బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది.కంటి ఆరోగ్యాన్ని కాపాడే జామపండుజామ పండులో ఉండే ఫోలేట్ మన పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ సమయంలో మహిళలకు వచ్చే నొప్పిని తగ్గిస్తుంది. జామపండు దృష్టిని మెరుగుపరుస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న జామపండును రోజుకు ఒకటి తింటే ఎంతో మంచిది. దీనివల్ల మనకు ప్రయోజనమే కానీ నష్టం లేదు.మెదడు పనితీరుకు, చర్మ ఆరోగ్యానికి జామపండు జామపండు నరాలకు పట్టుత్వాన్ని ఇస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. జామపండులో విటమిన్ కే, విటమిన్ బి త్రీ పుష్కలంగా ఉండడం వల్ల

ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జామ పండులో లైకోపీన్, కెరోటిన్, విటమిన్ ఏ, విటమిన్ సి పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన చర్మ సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి ముడతలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని ధృవీకరించలేదు.

## రాత్రి భోజనం తర్వాత ఇది ఒక్కటి తినండి.. మీ శక్తికి తిరుగుండదు!

భారతీయ గృహాలలో యాలకులు ఒక సాధారణ సుగంధ ద్రవ్యం. ఇది కేవలం ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఒక యాలకులు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి నోటి దుర్వాసనను తగ్గించడం వరకు అనేక విధాలుగా సహాయపడుతుంది. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుంది.1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణక్రియను మెరుగుపం`స్తుంది. భోజనం తర్వాత అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. యాలకులలో ఉండే గుణాలు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ ఎంజైమ్‌లు ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. అంతేకాకుండా, యాలకులు కడుపులో గ్యాస్ ఉత్పత్తిని తగ్గించి, కడుపు ఉబ్బరాన్ని నివారిస్తాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల మరుసటి రోజు ఉదయం మీరు తేలికగా, హాయిగా ఉంటారు.2. నోటి దుర్వాసనను తగ్గిస్తుంది: నోటి దుర్వాసన అనేది చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల నోటి దుర్వాసనను తగ్గించవచ్చు. యాలకులలో ఉండే సుగంధ తైలాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడతాయి. యాలకులు లాలాజలాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఇది నోటిని శుభ్రంగా ఉంచడానికి తోడ్పడుతుంది. సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా యాలకులు పనిచేస్తాయి. రసాయనాలు కలిగిన మౌత్ వాష్‌లకు బదులుగా, యాలకులు ఒక సహజమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నా యం."డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?"3. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:యాలకులలో యాంటీఆక్సిడెంట్లు



పుష్కలంగా ఉన్నాయి. యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ శరీరంలో అనేక వ్యాధులకు కారణమవుతాయి. యాలకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్, గుండె జబ్బులు , ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల శరీరం రాత్రంతా యాంటీఆక్సిడెంట్లను గ్రహిస్తుంది, ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.4. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు: యాలకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. శరీరంలో మంట అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యాలకులు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపులు , ఇతర ఇన్ఫ్లమేటరీ పరిస్థితులను తగ్గించడానికి సహాయపడుతుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల శరీరం రాత్రంతా మంటను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది, ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.5. రక్తపోటును నియంత్రిస్తుంది:యాలకులు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులు , స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యాలకులలో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, యాలకులు రక్త నాళాలను విశ్రాంతింపజేస్తాయి, ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది , రక్తపోటును తగ్గిస్తుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల రక్తపోటును నియంత్రించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాటు సారాయి రవాణా చేస్తున్న వాహనము స్వాదినము



**కొముర౦ భీ౦ ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 25,** దహెగాం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నాటుసారా రవాణా చేస్తున్న వాహనాన్ని తనిఖి చేసి 10 లీటర్ల నాటుసారాయి, టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని స్వాదినపరుచుకొని మర్రిపల్లి గ్రామానికి చెందిన జర్పుల ఆలుపై కేసు నమోదు చేసినట్టు కాగజ్నగర్ ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు.ఈ దాడులలో ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడికిలోనై గడ్డి మందు తాగి యువకుడు మృతి

**-కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా ఉన్నత చదువులకు దూరం**
**-వ్యక్తిలో ఒంటరితరమే ఈ ఆత్మహత్యకు ప్రేరణ**



**చెన్నారావుపేట: 25 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలో గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన పల్లకొండ సారయ్య కుమారుడు పల్లకొండ లాల్ ప్రసాద్ (25)సం గల యువకుడు గత మూడు రోజుల క్రితం గడ్డి మందు తాగాడు, గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి మూడు రోజులపాటు చికిత్స అందించారు.చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించాడు. మృతుడు పల్లకొండ లాల్ ప్రసాద్ పదవ తరగతి పూర్తి అయిన అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా తనకు తోచిన పనులు చేస్తూ కుటుంబానికి సహాయంగా ఉండేవాడు.తన తోటి మిత్రులందరు ఉన్నత చదువులు చదువుతున్నారని కానీ తన పరిస్థితి దీర్ఘమైన స్థితిలో ఉందంటూ మనస్థాపానికి గురై ఒంటరితనం...మానసిక ఒత్తిడికిలోనైన కారణంగా ఈ ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. చిన్నతనం నుండే గ్రామంలోని ఏక వ్యక్తితో చనువుగా మాట్లాడడం చూడలేదని, ఎప్పుడు ఒంటరిగా జీవిస్తూ, ఒంటరిగానే ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా పాపయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట: 25 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా డీఈవోగా గణేష్, అసిస్టెంట్ గా సాయిచరణ్, హెచ్ఎంగా మానస, ఉపాధ్యాయులకు తన్వేష్, హర్షిత, అక్షిత, సంజయ్, మౌనిక, అఖిల్, ఐశ్వర్య, ఐశ్వర్య, హేమంత్, ప్రేమ్చంద్, శ్రీకాంత్, సిద్ధు, నాగరాజు, మణికంఠ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం ప్రభాకర్ రావు మాట్లాడుతూ: పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన మరియు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం పెరుగుతుందని, పదవ తరగతి అనంతరం విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని, ఆ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని, రానున్న బోర్డు పరీక్షల్లో ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, బిక్షపతి, కృష్ణమూర్తి, షాహిదా, శ్రీనివాస్, మధుబాబు, నరసింహరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటన్ జిన్నింగ్ ఫ్యాక్టరీని సందర్శించిన విద్యార్థులు




**మద్నూర్: ఫిబ్రవరి 25** కామారెడ్డి జిల్లా మద్నూర్ కాటన్ జిన్నింగ్ ఫ్యాక్టరీలకు ప్రసిద్ధి గాంచిన మద్నూర్ మండల కేంద్రంలోని కృష్ణ ఫైబర్ కాటన్ జిన్నింగ్ ఫ్యాక్టరీని మంగళవారం రోజున పీఎం శ్రీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఇందులో ప్రత్తి ప్రెస్సింగ్, కాటన్ (దూది) తయారీ విధానం పరిశీలించారు. కాటన్ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, నాగనాథ్, ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

## అవగాహన సదస్సులకు బెజ్జూర్ ఎస్ఐకి ఆహ్వానం



**బెజ్జూర్ :ఫిబ్రవరి 25** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల కేంద్రంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ను,ఐసీఐ బాల సురక్ష ఇంపాక్ట్ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, ఈ సదస్సులకు రావాలని ఆయనకు ఆహ్వానం అందజేశారు. అనంతరం ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలతో పాటు పోలీస్ చట్టాలపైన అవగాహన కల్పించాలని వారికి సూచించారు.

## నేడు కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు



**చెన్నారావుపేట: 25 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ గుట్టపై మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచు కొని ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. బుధవారం మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుండే పలు పూజా కార్యక్రమాలు మొదలవుతాయని, సాయంకాలం ఉత్సవాలకు హాజరైన భక్తులచే లింగాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు శ్రీకృష్ణచార్యులు తెలిపారు.ఉత్సవాలలో భాగంగా గుట్టపై జాగారాలు ఉంటే భక్తులు వీక్షించడానికి ఎల్సిడి ప్రొజెక్టర్ ఏర్పాటుచేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని మరియు వచ్చిన భక్తులందరికీ అల్పాహారాన్ని అందిస్తామని, వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.కావున పెద్ద ఎత్తున చెన్నారావుపేట మండల ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ గుట్టపై నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు.

# గణితం సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ విద్యార్థుల అపూర్వ ప్రతిభ



**చెన్నారావుపేట: 25 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు గణితం సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో అపూర్వ ప్రతిభను కనబరిచారు.శ్రీనివాస్ రామానుజన్ రాష్ట్రస్థాయి గణిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థహై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జిల్లా స్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల చైర్మన్ శ్రీ కంది గోపాల్ రెడ్డి తెలిపారు.హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి పి.శశాంక్ గణితంలో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు, ఐదవ తరగతి విద్యార్థి ఇ.లక్ష్మీ త్రిపుర రాష్ట్ర స్థాయి 6వ ర్యాంక్, ఎనిమిదవ తరగతి విద్యార్థి జీ.సిద్ధార్థ గణితంలో జిల్లా 2వ ర్యాంకు, ఏడవ తరగతి విద్యార్థి కే.ఆది ముఖేష్ సైన్స్లో జిల్లా 3వ ర్యాంక్, జిల్లాస్థాయి కన్సోలేషన్ విభాగంలో ఎ.సంతోష్, ఎమ్.ధరణి ప్రియ, ఎమ్.సింధు, ఎస్.జస్వంత్, పి.వైశాలి, వి.శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీ కంది గోపాల్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, ఎస్.ఆర్.ఎఫ్ కోఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం, జిల్లా యంత్రాంగం ఆదేశాల బేఖాతరు కారణం పై గుర్రంపోడు తహసిల్దార్

**జి. కిరణ్ కుమార్ సస్పెండ్**




**గుర్రంపోడు : ఫిబ్రవరి 25 :**విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకుగాను సెలవుల్లో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులను జారీ చేశారు.గుర్రంపోడ్ తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గత నెల 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ సెలవును మంజూరు చేశారు. అయితే సెలవు ముగిసిన అనంతరం జనవరి 17న విధులలో చేరవలసి ఉండగా, కిరణ్ కుమార్ విధులలో చేరకుండా సెలవును జనవరి 31 వరకు పొడిగించారు. ఆ తదుపరి మరోసారి ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు సెలవును పొడగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కింద లబ్ధిదారుల ఎంపికతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ కు సెలవును మంజూరు చేయలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలో చేరాలని కోరడంతో పాటు, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను వివరణ ఇవ్వాలని కోరుతూ జి.కిరణ్ కుమార్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఫిబ్రవరి 25 వరకు కిరణ్ కుమార్ విధులలో చేరకపోవడమే కాకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో సెలవులో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సస్పెన్షన్ కాలంలో సెలవు పై ఉన్న తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎంపల్లి కోరికలు తీర్చే కల్పవల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా వెల్లీ విరిసిన జ్యోతి మహారాజ్ ఆశ్రమం

**భక్తుల కోరికలు తీర్చే అభయ ఆంజనేయుడు**
**మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం**



**సంగారెడ్డి,కంగ్టి,ఫిబ్రవరి 25 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఎంపల్లి మహా పుణ్యక్షేత్రం భక్తుల కోరికలను నెరవేర్చే కల్పవల్లిగా పేరొందిన పుణ్యక్షేత్రం ఎంపల్లి హనుమాన్ ఆలయం, ఎంపల్లి ఆలయ ప్రాంగణంలో నిత్య పూజలతో భక్తుల సందడి నెలకొంది. ప్రత్యేక అభిషేక పూజలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తుండడంతో పాటు వైష్ణవ సాంప్రదాయిక్ అఖండ హరినామ సప్తాహం, భజనలు,సంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.శ్రీ లక్ష్మణ సమేత సీతారామాంజనేయ స్వామి ఆలయం,శ్రీ రుక్మిణి పాండురంగ ఆలయం,శ్రీ పార్వతీ పరమేశ్వరుని ఆలయం ,శ్రీ త్రిమూర్తి దత్తాత్రేయ ఆలయం,నవగ్రహ ఆలయం,జ్యోతి మహారాజ్ దునితో పాటు పిరమిడ్ ధ్యాన కేంద్రం,ఇలా మందిరాల సముదాయంగా మారింది.ఎంపల్లి పరిసరం జ్యోతి మహారాజ్, 2014 లో అనారోగ్యంతో ఆలయ పరిసరాల్లోనే శివైక్యం పొందారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో మందిరం ను నియమించి జ్యోతి మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించారు ప్రతి సంవత్సరము మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో శివదీక్ష దారులకు శివా ఆశ్రమంగా మారింది. గత నెల రోజుల నుంచి శివదీక్ష దారులతో నిత్యం అభిషేక పూజలు అందుకోవడంతో పాటు శివనామస్మరణ ఆకుంటితంగా కొనసాగుతుంది. శివరాత్రి ఉత్సవాలకై ఆలయాన్ని సుందరీకరించారు. వైష్ణవ సాంప్రదాయిక్ అఖండ హరినామ సప్తహమును ప్రారంభించారు. బుధవారము మహాశివరాత్రి ఏకాదశి మరుసటి రోజున దేహు నివాసి శ్రీ సంత జగద్గురు తుకారాం మహారాజ్ పంచమ వేద గాథ పూజ,శుక్రవారం రోజున కాలా కీర్తన నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు,ఆంజనేయ స్వాములు,శివ స్వాములు,అయ్యప్ప స్వాములు,సన్నిధిగా మారి నిత్యం గుడి గంటల చప్పుళ్ళతో మారు మోగుతుంది. భక్తులతో సందడిగా మారింది.మండలంలోని జంమ్గి కే శివరకు తగిలి ఉన్న గ్రామంగా ఎంపల్లి ప్రసిద్ధి,అక్కడ గతంలో ఇళ్లు ఉండేవి.రెవిన్యూ గ్రామంగా పరిగణించబడింది. కానీ దాదాపు 60 ఏళ్ల క్రితం ఎంపల్లి గ్రామంలోని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో పాటు ఒకరి నుంచి మరొకరికి అంటు వ్యాధులు సోకుతున్నాయనే ఆందోళనతో గ్రామం ఖాళీ చేసినట్లు సమాచారం.అప్పటికే అడవిలో దట్టమైన చెట్లలో వెలసిన హనుమాన్ విగ్రహం ఒకటి మహా మర్రి చెట్టు కింద భక్తుల పూజలను అందుకుంది.ఆలయం పరిసరాల్లో వెళ్లాలన్న ప్రజలు భయపడేంత గుట్టలు,చెట్లు, పొదలు,ఉండేవి. ఆపద మొక్కుల కోసం మొక్కుకున్న వారికి కోరికలు తీర్చే కొంగు బంగారంగా భక్తులు విశ్వాసంగా ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహిస్తున్నారు. ఇలా దినదినం భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో పాటు ఆలయ అభివృద్ధి నిరంతరంగా జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలోని చిన్నగంజం మండలం కడపకూదూరు గ్రామానికి చెందిన రంగారావు, హనుమాన్ ఆలయ దర్శనార్థం వచ్చి ఇక్కడే జ్యోతి మహారాజ్ పేరుతో స్థిరపడ్డారు.1993 వ సంవత్సరం నుంచి 2014 వ సంవత్సరం వరకు 21 ఏళ్లు ఆలయని అభివృద్ధి పరిచారు.శ్రీ హనుమాన్ మందిర్ పరిసరాల్లో శ్రీ కాశీ విశ్వనాథుని ఆలయాన్ని,శ్రీ లక్ష్మణ సమేత సీతా రామాంజనేయ ఆలయాన్ని, త్రిమూర్తి దత్తాత్రేయుని ఆలయాన్ని,శ్రీ రుక్మిణి పాండురంగ ఆలయాలను పునరుద్ధరించారు.

# మహాశివరాత్రి జాతరకు పోలీసులు విశేష ఏర్పాట్లు

**కౌటాల ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 25** :కొముర౦ భీ౦ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కౌటాల ఎస్ఐ నాయిని మధుకర్ ఆధ్వర్యంలో తాటిపల్లి గ్రామ రహదారి పక్కనున్న పొదలు, చెట్లు తొలగించే పనులు పూర్తయ్యాయి. వేల సంఖ్యలో భక్తులు, వాహనాలు తరలివచ్చే నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఎస్ఐ మధుకర్ తెలిపారు. రవాణా, గంగా స్నానం ప్రదేశాలు, అన్నదానం టెంట్ల ఏర్పాటు సహా జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, కమిటీకి అవసరమైన సూచనలు అందిస్తున్నారని భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా?



చాలామంది ఎక్కువగా నాన్ వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. మాం సాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు?మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెరగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.టీ తాగడంచాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి.

## జిల్లా లో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం....

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ దండే విఠల్.......



**కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో మంగళవారం రోజున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఎమ్మెల్సీ దండే విఠల్ గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునీర్ జాబీర్ అహ్మద్ పాల్గొన్నారు. దండే విఠల్ గారు మాట్లాడుతూ ఈనెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, ఉపాధ్యక్షుడు శివరాం నాయక్, శ్రీకాంత్ డోంగ్రా సంతోష్ వెంకటేష్ ముజంమిల్ అఖిల్ పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది

### కన్న తండ్రిని చంపిన కసాయి కొడుకు



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 25 పరిగి :** కన్న తండ్రిని కర్రతో కొట్టి చంపిన కసాయి కొడుకు ఈ ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం రావులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు,తెలిపిన వివరాల ప్రకారం రావులపల్లి గ్రామానికి చెందిన రహీం కు ఐదుగురు కుమారులు ఉండగా,అందులో చిన్న కుమారుడు పీర్ మహమూద్,గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్ లో పని చేసుకుంటూ అక్కడే నివసించేవాడు మృతుడు రహీం కు తన భార్యకు చిన్నపాటి గొడవ కావడంతో రహీం భార్య మహమ్మద్ దగ్గరే ఉండేది సోమవారం రాత్రి రహీం,తన కుమారుడు మహమూద్ పనిచేసే ఫామ్ హౌస్ కు తన భార్యను తోలుకొచ్చేందుకు వెళ్లినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆ సమయంలోనే తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో కర్ర తీసుకొని కన్న తండ్రిని బలంగా కొట్టినట్టు తెలిపారు.తీవ్ర గాయాలైన రహీం అదే రాత్రి తిరిగి ఇంటికి వచ్చి పడుకున్న రహీం మరుసటి రోజు ఎంత పిలిచి లేపిన లేవకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే రహీం మృతి చెందినట్లు తెలిపారు.ఇట్టి సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఘటన స్థలానికి చేరుకొని నిందితుడు మహమూద్,నుఅదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## అటవీశాఖ భూమిలో అక్రమంగా మట్టి తవ్వుతున్న జెసిబి సీజ్



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 25 పరిగి :** అడవి శాఖ ఆధీనంలో ఉన్న భూమిలో మట్టితోవ్వుతున్న జెసిబి ని పట్టుకొని సీజ్ చేసినట్టు పరిగి అటవీశాఖ క్షేత్రధికారి జి.ప్రతిమ తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలం నజీరాబాద్ లో సమీపంలో అడవి శాఖ ఆధీనంలో ఉన్న భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నట్టు పరిగి ఫారెస్ట్ అధికారులకు సమాచారం మేరకు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు, అక్రమంగా మట్టితోవుతున్న జెసిబి ని సీజ్ చేసి ఫారెస్ట్ ఆఫీసుకు తరలించి 30 వేల రూపాయలు జరిమానా విధించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అడవి శాఖ ఆధ్వర్యంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అనుమానాస్పదంగా తల్లీ కొడుకుల ఆత్మహత్యలు..

### వికారాబాద్ జిల్లాలో ఘటన





**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 25 :** అనుమానస్పదంగా తల్లి కొడుకుల ఆత్మహత్య వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామనికి చెందిన ఎల్లమ్మ, మొగులప్ప, తల్లి కొడుకు అనుమానస్పదంగా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇట్టి విషయాన్ని గమనించిన స్థానికులు, బషీరా బాద్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాలను పరిశీలించగా, మృతుడు మొగులప్ప, మర్మాంగాల దగ్గర రక్తం మరకలు ఉండడంతో తల్లి కుమారుడి ఆత్మహత్యలపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు ఇద్దరు మృతి పట్ల అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.

# డబ్బులు ముఖ్యం కాదు దేశం ముఖ్యం



**కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణ అధ్యక్షులు శివ కుమార్ గారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించిన ప్రయోజనం ఏమి ఉండదని నిన్న మంచిర్యాలలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రసంగించడం జరిగింది అలాంటప్పుడు మన గ్రాడ్యుయేటర్స్ అందరూ మన హక్కుల కోసం పోరాడే భారతీయ జనతా పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు ముస్లిం సోదరులు ఇప్పటివరకు జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకు మద్దతు తెలిపారు మరియు ఎంపీ ఎన్నికల్లో కూడా పూర్తి మద్దతు తెలిపారు వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అదే విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వారి పూర్తి మద్దతు నాకు తెలిపి భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాను ఆర్మీలో ఉంటే డిఎన్ఎస్ అలన్స్ సంబంధించి డబ్బులు ఎక్కువ ఇస్తే కాంగ్రెస్ కి ఓటు వేయాలి అని అనేవాళ్ళు కానీ మనకు డబ్బుతో అవసరం లేదు అందుకే మనం దేశం ని కాపాడుకోవాలంటే బీజేపీ కి ఓటు వెయ్యాలి అని అన్నారు స్థానిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు చ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని అన్నారు ఒక్కసారి అలోచించి భాజపా మద్దతుతో కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు.

### సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ



**కగజ్ నగర్ :**ఈనెల 27వ తేదీ జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మెదక్- కరీం నగర్ -నిజామాబాద్ - అదిలాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడ్డ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూటుకూరి నరేందర్ రెడ్డి గారిని గెలిపించండి ముంజం ఆనంద్ కుమార్ సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ ఉమ్మడి నాలుగు జిల్లాలలో కలిపి గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఏడుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు గెలిచిన ప్పటికీ కనీసం నయా పైసా పని కూడా చేయలేదని ఆరోపించా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిరిపూర్ నియోజకవర్గంలో బిజెపి గెలిచి నా కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు కూడా చేపట్టలేదు కావున బిజెపి ని ఓడించాలి , ఆదిలాబాద్ సిసిఐ ఫ్యాక్టరీ గాని, నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కనీసం ఒక రూపాయి కూడా కేటాయించలేదని, నిజామాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ గాని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గాని, కరీంనగర్ కాజీపేట రైల్వే లైన్ కానీ, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఒక్క నవోదయ స్కూల్ గాని, సైనిక్ స్కూల్ గాని తేలేదని ఆరోపించారు. బొగ్గ బ్లాక్లను వేలం వేశారని దుయ్యబట్టారు. ప్రజలకు ఏ ఒక్క మంచి పని కూడా చేయకుండా బిజెపికి పట్టభద్రులకు ఓటు హక్కు అడిగే అర్హత లేదని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలన్న మోడీ ప్రభుత్వం గత 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందన్నారు. కుమురం భీం జిల్లాలో సిర్పూర్ నియోజకవర్గం గెలిచిన బిజెపి అభ్యర్థి 100 రోజుల్లో 100 కోట్లు తీసుకొస్తానని ప్రగల్బాలు పలికి కి ఒక్క రూపాయి అభివృద్ధి పని కూడా చేయలేదని ఆరోపించారు. పైపెచ్చు ఉత్తర తెలంగాణ జిల్లాలలో మత ఘర్షణలకు, కులకర్షణలకు బిజెపి ఆజ్యం పోస్తుందని అటువంటి అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్న లౌకిక విలువలను కాపాడాలన్న లౌకికశక్తి అయినటువంటి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లాలోని పట్టభద్రులను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) CPM విజ్ఞప్తి చేస్తుంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి

### మానకొండూర్ శాసనసభ్యుడు: డాక్టర్ కవ్వంపల్లి



**శంకరపట్నం/ ఫిబ్రవరి 25 :**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పట్టబద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పట్టభద్రులు, పార్టీశ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ,, యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని కోరారు.అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేయాలని ఆయన కోరారు.పోలింగ్ రోజున పట్టబద్రులంతా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు.పట్టబద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు వేశారో లేదో వాకబు చేయాలన్నారు.పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ పలువురు పట్టబద్రులకు స్వయంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, జిల్లా కార్యదర్శి బండారు తిరుపతి,మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చారిత్రక ఘట్టంగా మహాకుంభమేళా



భారతదేశంలో మహోజ్వల ఘట్టం ముగింపు దశకు చేరుకుంది. 144 ఏళ్లకోమారు వచ్చే మహాకుంభమేళా మహాశివరాత్రి పర్వదినంతో ముగియనుంది. ఇప్పటికే 65కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నట్లు యూపి ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. శివరాత్రి బుధవారం మరింతమంది చేరితే అసలు లెక్కలు తేలుతాయి. అయితే పవిత్ర స్నానాలు ఆచరించిన వారి సంఖ్యను చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ జనాభా భారత జనాభాకు సగంగా ఉండడం విశేషం. దేశవిదేశాల నుంచి కూడా కోట్లాది సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, సిఎ యోగి ఆదిత్యనాథ్, ఎపి మంత్రులు పవన్ కళ్యాణ్, లోకేష్ దంపతులు ఇలా ఒక్కరేమిటి ఎందరో విఐపిలు పుణ్యస్నానాలు ఆచరించారు. స్వల్ప ఘటనలు మినహా ఓ రకంగా కుంభమేళా అద్భుతంగా సాగిందనే చెప్పాలి. మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాట ఒక్కటే కొంత ఆందోళనకు గురిచేసింది. రెండుమూడు చిన్నచిన్న ఘటనలు..అంటే స్వల్ప అగ్నిప్రమాదాల్లాంటివి జరిగాయి. ఇవి మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. ఇందుకు యూపి ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. దాదాపు రెండేళ్ల ముందునుంచే ఈ మహాఘట్టం కోసం ఏర్పాట్లు మొదలయ్యాయంటే .. ఎంతగా జాగ్రత్తలు తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ఇక చివరిదశకు చేరింది. ఇవరాత్రి పర్వదిన స్నానాలతో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. చివరి అమృత్ స్నానం కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టం చేశారు. భక్తుల స్నానాలకు ఇబ్బందులు లేకుండా తొక్కిసలాటకు అవకాశం లేకుండా గట్టి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్' గా అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మొత్తం ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసులకు చెందిన వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రకటించారు. యాత్రికులంతా ఈ మార్గదర్శకాలను పాటించాలని, అధికారులకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.చివరి రోజు అమృత స్నానాల కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లక్నో, ప్రతాప్‌గఢ్ వైపు నుంచి వచ్చే యాత్రికుల కోసం ఫాఫామౌ ఘాట్‌ను నియమించారు. రేవాన్, బండా, చిత్రకూట్, మీర్జాపూర్ వైపు నుంచి వచ్చే వారికోసం ఆరైల్ ఘాట్‌ను రిజర్వ్ చేశారు. కౌశాంబి నుంచి వచ్చే భక్తుల కోసం సంగం ఘాట్‌ను కేటాయించారు. మరోవైపు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసులు భారీగా మోహరించారు. వాహనాలు సాఫీగా ముందుకు సాగేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే.. 40 పోలీసు బృందాలు మోటార్‌బైక్‌లపై ఆయా మార్గాల్లో మోహరించారు. ప్రయాగ్‌రాజ్‌ను కలిపే ఏడు ప్రధాన రహదారుల్లో అదనపు డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారులు విధుల్లో ఉండనున్నారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం (ఘసతిలినితి ఘజీనిణజీప)లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 64 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రకటించింది. ఇక చివరి రోజు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా పారిశుధ్య కార్మికులు కుంభమేళా ప్రాంతంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 15,000 మంది పారిశుధ్య కార్మికులు ఇక్కడ నాలుగు జోన్లలో క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. ఈ రికార్డుకు సంబంధించిన వివరాలను మూడు రోజుల్లో వెల్లడించనున్నట్లు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు తెలిపారు. 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళా లో 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేయబోతున్నారు. పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియ నుంది. దాదాపు 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివచ్చారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 63 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమ స్నానం ఆచరించారు. శివరిత్రి చివరిరోజుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. మొత్తంగా మహాకుంభ మేళాతో ప్రపంచం దృష్టిని భారత్ ఆకర్షించిందనడంలో సందేహం లేదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మార్చ్ 2 కు వనపర్తికి రానున్న సీఎం.రేవంత్ రెడ్డి



**వనపర్తి. జిల్లా 25 :** మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లురవి, వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. వచ్చే నెల మార్చ్ 2వ తేదీన ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎన్ముల రేవంత్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్ కర్నూల్ పార్ల మెంట్ సభ్యులు డాక్టర్.మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, సీఎంరాక సంద˘ర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రికి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు.

## కుటుంబ సర్వేలో భాగంగా పరిశీలనకు చేర్యాలకు వచ్చిన బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి





**/చేర్యాల:**చేర్యాల పట్టణంలోని మున్సి పల్ ఆఫీసుకు బీసీ కమిషనర్ మెంబర్ బాల లక్ష్మీ రావడం జరిగింది.కుటుంబ సర్వే గురించి ఏ రకంగా సర్వే జరుగుతుందని మున్సి పల్ అధికారులను అడగడం జరిగింది కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు నమోదు చేసుకునే విధంగా వారికీ అవగాహన కల్పించాలని సూచించారు కుటుంబ సర్వేను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని దానికి మున్సిపల్ అధికారులు దృఢ సంకల్పంతో పని చేయాలని సూచించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఇమ్యునరేటర్లు, ఆర్పీలు, సూపర్వైజర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలసిన అజ్జు యాదవ్





**/సిద్దిపేట జిల్లా:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట నుండి కరీంనగర్ వెళ్తున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్న మరియు రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్న సిద్దిపేట నియోజకవర్గం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ స్టేజి వద్ద కలిసినా కాంగ్రెస్ యువనేత అజ్జు యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్ మరియు చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు.

## సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం





**సత్తుపల్లి ఫిబ్రవరి 25:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో మంగళవారం రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు కాలేజి వార్షికోత్సవం మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ద్వితీయ సంవత్సర విద్యార్థినీలు చాలా క్రమశిక్షణతో పై చదువులు చదివి ప్రతిఒక్కరూ ఉన్నత స్థితిలో ఉండాలని, ప్రతిఒక్కరూ సమాజ సేవ చేయాలని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల, వనజరాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, వెంకటేశ్వరావు, జబీనా, సంధ్యారాణి, ప్రియాంక, వెంకటేశ్వర్లు, సీత పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### జిల్లా అధ్యక్షులు విజయ కుమార్

**కొండపాక మండల్:**ఈనెల 27 తేదీన జరుగు నున్న ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ ఊటూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంతో టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ గారి పిలుపుమేరకు గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రచారం చేయడం జరుగుతుందని అందులో భాగంగా కొండపాక మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ని ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 35 ఏళ్లుగా విద్యారంగంలో ఉంటూ రాష్ట్రంలో 54 విద్యాలయాలను




స్థాపించి తల్లిదండ్రుల ఆశయా లకు అనుగుణంగా ప్రపంచ ప్రమాణాలు పాటిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీగా పోటీ చేయనున్నారు అన్నారు, ప్రతి ఏడాది వందలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ విద్యాసంస్థల్లో సుమారు 5000 మందికి ప్రత్యేకంగా 2000 వేల కుటుంబాలకు పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నారన్నారు, రెండు మార్లు ప్రైవేటు జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందించారు అన్నారు, ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసేలా అందరు కృషి చేయాలన్నారు, నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగుల నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు, నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏకతాటిపై సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, ఎర్ర బిక్షపతి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను, నాయకులు కిషన్, సంజీవ్, కర్ణాకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నూట డెబ్బెయి మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### ఎస్పీ కార్యాలయం సిఇఐఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్ అధికారులు,సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**కొత్తగూడెం జిల్లా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదుల తో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న నూట డెబ్బెయి మంది భాధితుల కు మంగళవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం







జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించి నప్పుడు మాత్రమే అట్టి మొబైల్ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్,మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్

### నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు నాగపురి కిరణ్ కుమార్ వేచరేణి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ ఓ సీ అందజేత

**జనగామ:**జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి వెంకటేష్ గౌడ్ తల్లి అనారోగ్యం తో బాధపడుతుండగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, బీసీ



సంక్షేమం రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలుప గా, వెంటనే స్పందించి రెండులక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఫండ్ ని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురికిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.



# గుడిమల్లం బైపాస్ రోడ్డు ప్రారంభించిన.. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల..

**ఏర్పేడు మండలం:**పాపా నాయుడు పేట.. గుడిమల్లం వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రారంభించిన మన ప్రియతమ ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి మరియు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బతల గిరి నాయుడు,టీడీపీ నేతలుచిరంజీవి నాయుడు పెరం ధనంజయ నాయుడు నాగరాజు నాయుడు ,రాస్ వెంకటరత్నం నాయుడు, నిరంజన్ బాబు నాయుడు ,కృష్ణప్ప మొదలి , ముని రెడ్డి ,అర్జున్ బాబు రవి కుమార్, జాఫర్ రోశయ్య విజయ్ సురకని శ్రీను, తంబ మురుగప్ప , స్టార్ కృష్ణ సీతాపతి విక్రమ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారుపాపా నాయుడు పేట..



గుడిమల్లం వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రారంభించిన మన ప్రియతమ ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారు మరియు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బతల గిరి నాయుడు ,టీడీపీ నేతలుచిరంజీవి నాయుడు పెరం ధనంజయ నాయుడు నాగరాజు నాయుడు , రాస్ వెంకటరత్నం నాయుడు, నిరంజన్ బాబు నాయుడు ,కృష్ణప్ప మొదలి ,ముని రెడ్డి ,అర్జున్ బాబు రవి కుమార్, జాఫర్ రోశయ్య విజయ్ సురకని శ్రీను, తంబ మురుగప్ప స్టార్ కృష్ణ,సీతాపతి విక్రమ్,లోకేష్ పాల్గొన్నారు

# ఆర్టీవో పేరుతో దారిదోపిడి చేస్తున్నది ఎవరు ప్రభుత్వ అధికారుల? నకిలీల?

**వరంగల్, ఫిబ్రవరి 25:**వరంగల్ జిల్లాలోని పంత్తిని గ్రామం దగ్గర రోడ్డు మధ్యలో వారం క్రితం చెకింగ్ జరిపిన అధికారులు నకిలీనా ప్రభుత్వ అధికారిన ఆర్టీవో పేరు చెప్పి హోండా రెడ్ కలర్ కార్ లో ఉన్న వ్యక్తులు ఇద్దరు పోలీస్ డ్రెస్ లో ఉండగా మరొకరు సివిల్ డ్రెస్ లో ఉన్నారు చెకింగ్ పేరుతో ఖమ్మం హైవే వెహికల్స్ ను ఆపుతున్న క్రమంలో బులెరా బండి నడిపే వ్యక్తిని ఆపి చెకింగ్ పేరుతో బండి పేపర్లు స్లాబ్ అయ్యాయి డేట్ ఎక్స్పైరి అయింది అని బెదిరించిన అధికారులు సదరు డ్రైవర్ నేను మళ్ళీ పేపర్ రెన్యువల్ చేపించుకుంటా అని ఎంత మొరపెట్టుకున్న



వినని అధికారులు చివరిగా 5000 కడితే గాని బండి వదలని ఆర్టీవో ప్రభుత్వ అధికారుల లేదా డూప్లికేట్ గాళ్లు బండి నడిపే డ్రైవర్ కు లైసెన్సు లేకున్నా బండి పేపర్ లేకుండా ఉంటే ప్రభుత్వ అధికారులు పోలీసు మరియు విజిలెన్స్ ఆర్టీవో అధికారులు ఎవరైనా సరే పట్టుకున్నటువంటి బండిమీద ఫైన్ వేయాలి కానీ నాలాంటి పేదవాడు పొట్టకూటి కోసం ఇలా రోజు బండి నడుపుకునే వ్యక్తుల దగ్గర దారి దోపిడీ చేయడం ఇది చాలా అమానుషం అంటూ మంగళవారం తన బండి పేపర్స్ రెన్యువల్ చేపించుకున్న బాధితుడు

# ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలి

### కొమ్ము సురేష్ కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు

**వనపర్తి. జిల్లా:**తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుంచి ఇప్పటివరకు పేదవారి గృహ నిర్మాణం కలగానే మిగిలిపోయింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి 12 సంవత్సరాలు పూర్తయిన పేదవాని కల కలగా నే మిగిలి పోయింది.గత టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ గా మారిన పార్టీ పేద సామాన్య ప్రజలను మరచి.ధనికులకు భూస్వాములకు ఆ పార్టీ కార్యకర్తలకు తెలంగాణ ఆర్థిక వనరులను దోచిపెట్టింది.ప్రజలు విసుకు వచ్చి.ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు.మీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 14 నెలలు పూర్తవుతుంది.ఈ రాష్ట్రంలో ఇల్లు లేని వారికి ఇండ్లు ఇవ్వలేకపోతున్నారు.గత ప్రభుత్వం ప్రజా అగ్రహాన్ని గుర్తైన సంగతి మర్చిపోవద్దు. ఒంటెద్దు పోకడలు పోకుండగా ఇండ్లు లేని పేదలకు పక్క గృహ నిర్మాణాన్ని చేపట్టండి.గత ప్రభుత్వం లాగా ఊరించి ఊరించి ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దు.మా ఊరు గురించి ఇంత పెద్ద కొత్తకోట




మున్సిపాలిటీలో గత 10 సంవత్స రాల కాలంలో, ఒక ఇల్లు వచ్చిన దాఖలు లేవు.కనీసం మీ ప్రభుత్వం లోనైనా గృహ నిర్మాణం చేపడతారేమో. అనుకున్నాము కానీ మీరు కూడా దొరగారి పాటనే పాడుతున్నారు. ప్రజలు తెలివైన వాళ్ళు గుర్తించాలి.ప్రజలు మిమ్మల్ని ఏం చేయ్యాక పోవచ్చు కానీ భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఓటు వారితో ఉంది. అదే. ఓటు హక్కు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఓటుతోనే సమాధానం ఇస్తారు. దయచేసి మీరు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి. నెరవేర్చాలి లేదంటే తగిన సమయంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు.

# వాళ్లను ఇంటికి పంపి.. నువ్ మస్తు ఎంజాయ్ చేస్తున్నవ్‌లే



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ దూకుడు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే ఆడిన రెండు మ్యాచ్‌లల్లో జయభేరి మోగించింది. రెండు మ్యాచ్‌లు- రెండు విజయాలతో నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. గ్రూప్ ఏలో రెండో స్థానంలో నిలిచింది. సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ గ్రూప్‌లో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్.. రేసు నుంచి తప్పుకొన్నాయి.

ఈ నెల 20వ తేదీన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది భారత్. ఆరు వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్దేశించిన 228 పరుగులను 46.3 ఓవర్లలో కొట్టిఅవతల పడేసింది. శుభ్‌మన్ గిల్ నూటొక్క పరుగులతో చెలరేగిన గేమ్ అది.ఈ నెల 23వ తేదీన తన మలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌కు చుక్కలు చూపించింది టీమిండియా. ఇక్కడా ఆరు వికెట్ల తేడాతోనే జయకేతనాన్ని ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్దేశించిన 241 పరుగులను 42.3 ఓవర్లలోనే ఊదేసింది. టీమిండియా బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లీ సెంచరీతో కదం తొక్కాడీ మ్యాచ్‌లో.ఇక తన తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టబోతోంది రోహిత్ సేన. ఈ మ్యాచ్ ఈ ఆదివారం జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం దీనికి వేదిక. మధ్యాహ్నం 2:30 గంటలకు గేమ్ మొదలవుతుంది.

ఇప్పటికే ఈ రెండు జట్లూ కూడా సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. బంగ్లాదేశ్‌పై గెలిచిన తరువాత గ్రూప్ ఏలో అగ్రస్థానానికి ఎగబాకింది న్యూజిలాండ్.గ్రూప్ ఏలో తొలి రెండు అగ్రజట్ల మధ్య మ్యాచ్ కావడం వల్ల దీనిపై అందరి దృష్టి నిలిచింది. లీగ్ దశలో భారత్-న్యూజిలాండ్ ఆడబోయే చివరి మ్యాచ్ ఇదే. దీన్నీ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాయి ఈ రెండు జట్లు కూడా. ఈ గేమ్‌తోనే లీగ్ దశ కూడా ముగుస్తుంది. మంగళవారం అంటే మార్చి 4వ తేదీన తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది.మ్యాచ్‌కు ఇంకా చాలా సమయం మిగిలివుండటం, సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో టీమిండియా కేప్టెన్ రోహిత్ శర్మ కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్నాడు దుబాయ్‌లో. కుమార్తె సమైరాతో కలిసి సిటీ మొత్తం చక్కర్లు కొట్టాడు. ఫొటోలకు ఫోజులిచ్చాడు. పాకిస్తాన్‌పై గెలవడం, ఆ జట్టు లీగ్ దశలోనే తప్పుకోవాల్సి రావడంతో గుండెల మీద భారం దిగినట్టయింది రోహిత్ శర్మకు.

# టీమిండియాకు ఇంత మేలు చేస్తారా? ఐసీసీపై పలువురు క్రికెటర్ల ఆగ్రహం..

ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ టీమిండియా దూకుడు ప్రదర్శిస్తోంది. ఇప్పటివరకు జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి సత్తా చాటింది. బంగ్లాదేశ్‌తోనూ, పాకిస్తాన్‌తోనూ జరిగిన మ్యాచ్‌ల్లో గెలుపొందింది. ఈ రెండు మ్యాచ్‌లూ దుబాయ్ జరిగాయి. ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ జరుగుతుండగా, భద్రతా కారణాల రీత్యా ఆ దేశానికి వెళ్లడానికి టీమిండియా సిద్ధపడలేదు. దీంతో భారత్ ఆడే మ్యాచ్‌లను దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగానే జరుగుతాయి. ఇదే టీమిండియాకు అడ్వాంటేజ్ అని పలువురు క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు.ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడుతుండడం కచ్చితంగా ఆ జట్టుకు కలిసొస్తుందని ఆస్ట్రేలియా ఆటగాడు ప్యాట్ కమిన్స్ ఇంగ్లండ్ మాజీ ఆటగాళ్లు



మైకేల్ అథర్టన్, నాజీర్ హుస్సేన్ అభిప్రాయపడ్డారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే జట్లన్నీ రకరకాల వేదికల్లో ఆడుతున్నాయి. మ్యాచ్‌ల మధ్యలో ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. కొత్త పరిస్థితులకు అలవాటు పడాల్సి ఉంటుంది. భారత్‌కు ఆ సమస్య లేదు. టోర్నీ మొత్తం ఒకే వేదికలో ఆడుతుంది. ఒకే మైదానంలో ఆడితే అక్కడి పరిస్థితులు, పిచ్ స్పందించే తీరుపై మెరుగైన అవగాహన ఉంటుందఅథర్టన్ వ్యాఖ్యానించాడు.

ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడడం కచ్చితంగా కలిసొచ్చే విషయమేనని, టీమిండియాకు అదే పెద్ద అడ్వాంటేజ్ అని నాజీర్ హుస్సేన్ కూడా అభిప్రాయపడ్డాడు. దుబాయ్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందనే భావనతో టీమిండియా ఎక్కువ మంది స్పిన్నర్లను తీసుకుంది. కానీ, రకరకాల మైదానాల్లో ఆడే ఇతర జట్లకు అలాంటి స్థిరమైన తుది జట్టు కూర్పు కుదరద నాజీర్ హుస్సేన్ అన్నాడు. టీమిండియా చాలా బలమైన జట్టు. అలాంటి జట్టుకే ఒకే వేదికను ఇవ్వడం మాత్రం తప్పు. టీమిండియా విషయంలో ఐసీసీ పక్షపాతంతో

# బంగ్లా, పాక్ ఇంటికి ఒక్క మ్యాచ్‌తో రెండు ఫలితాలు..

రావల్పిండి: ఒక్క మ్యాచ్‌తో రెండు ఫలితాలు.. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా సోమవారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 'ఎ' నుంచి నాలుగేసి పాయింట్లతో కివీసతో పాటు భారత్ కూడా సెమీఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. అటు కచ్చితంగా గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో ఓటమితో బంగ్లా, ఇప్పటికే రెండు ఓటములతో ఉన్న ఆతిథ్య పాక్ ఇంటిముఖం పట్టాయి. ఈ మ్యాచ్‌లో రచిన్ రవీంద్ర (112) క్లాస్ ఇన్నింగ్స్‌తో జట్టును విజయం వైపు నడిపించాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 236 పరుగులు చేసింది. కెప్టెన్ షంటో (77), జాకెర్ అలీ (45), రిషాద్ (26) మాత్రమే రాణించారు. బ్రేస్‌వెల్‌కు నాలుగు, ఓరౌర్క్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో కివీస్ 46.1 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగులు చేసి గెలిచింది. లేథమ్ (55), కాన్వే (30) ఆకట్టుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బ్రేస్‌వెల్ నిలిచాడు.

శతక భాగస్వామ్యంతో..: ఛేదన ఆరంభంలోనే కివీసకు బంగ్లా బౌలర్లు షాకిచ్చారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ విల్



యంగ్‌ను పేసర్ టస్కిన్ డకౌట్ చేయగా.. యువ పేసర్ నహీద్ రాణా వెటరన్ విలియమ్సన్ (5)ను దెబ్బతీశాడు. దీంతో 15/2 స్కోరుతో కివీస్ ఇబ్బందుల్లో పడింది. అదే జోరులో బంగ్లా సంచలన ఫలితం సాధించేనా? అనిపించింది. కానీ గాయంతో తొలి మ్యాచ్‌కు దూరమైన రచిన్ రవీంద్ర అదిరే ఆటతో జట్టును ఆదుకున్నాడు. ఏడో ఓవర్‌లో రచిన్ రెండు, ఎనిమిదో ఓవర్‌లో కాన్వే మూడు ఫోర్లతో బంగ్లా బౌలర్లపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. కానీ 16వ ఓవర్‌లో కాన్వేను ముస్తాఫిజుర్ అవుట్ చేయడంతో మూడో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత లేథమ్‌ను అండగా చేసుకున్న రచిన్ 49 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. సంయమనంతో ఆడిన ఈ జోడీని విడదీసేందుకు బంగ్లా చెమటోడ్చాల్సి వచ్చింది. లేథమ్ కాస్త ఆచితూచి ఆడినా.. రచిన్ మాత్రం బంతులను వృథా చేయలేదు. అడపాదడపా బౌండరీలతో 95 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. అటు 38వ ఓవర్‌లో స్కోరును 200కి చేర్చిన రచిన్‌ను స్పిన్నర్ రిషాద్ అవుట్ చేశాడు. అప్పటికే నాలుగో వికెట్‌కు 128 పరుగుల భారీ భాగస్వామ్యం సమకూరింది. అనంతరం హాఫ్ సెంచరీ అయ్యాక లేథమ్ రనౌట్‌గా వెనుదిరిగాడు. అయితే, విజయానికి 50 బంతుల్లో 23 పరుగులే కావాల్సి ఉండడంతో కివీస్‌కు ఇబ్బంది లేకపోయింది. ఫిలిప్స్ (21 నాటౌట్), బ్రేస్‌వెల్ (11 నాటౌట్) 46.1 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

షంటో పోరాటం:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాకు ఓపెనర్లు షంటో, తన్‌జీద్ శుభారంభం అందించారు.

# టాస్ పడకుండానే మ్యాచ్ రద్దు.. సెమీస్‌పై సస్పెన్స్ కంటిన్యూ





ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా.. ప్రస్తుత క్రికెట్‌లో రెండు బడా జట్లు. చిరకాల ప్రత్యర్థులు కాకపోయినా ఈ టీమ్స్ బరిలోకి దిగిన ప్రతిసారి కొదమసింహాల్లా కొట్టుకుంటాయి. క్వాలిటీ క్రికెట్‌తో ఆడియెన్స్‌ను ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేస్తుంటాయి. అందుకే ఆసీస్-ప్రొటీస్ ఫైట్ కోసం అందరూ ఎగ్జయిటింగ్‌గా ఎదురు చూస్తుంటారు. చాంపియన్స్ ట్రోఫీలో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అనగానే హ్యూజ్ బజ్ నెలకొంది. మ్యాచ్ చూసి ఎంజాయ్ చేద్దామని ఫ్యాన్స్ రెడీ అయిపోయారు. కానీ ఏం లాభం? టాస్ కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం..వదలని వరుణుడుఆస్ట్రేలియా-సౌతాఫ్రికా మధ్య ఇవాళ జరగాల్సిన గ్రూప్ బీ మ్యాచ్ రద్దయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు అనౌన్స్ చేశారు. ఒక్క బంతి కాదు కదా.. కనీసం టాస్ కూడా పడకుండానే మ్యాచ్ రద్దవడంతో అభిమానులు నిరాశలో మునిగిపోయారు. మ్యాచ్ రద్దుతో రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. మొదట వాన తగ్గేలా కనిపించడంతో 20 ఓవర్ల చొప్పున ఆడించే చాన్స్ ఉందని వినిపించింది. కానీ చివరకు మ్యాచ్‌ను రద్దు చేశారు.

# గొడవ తర్వాత డైమండ్స్.. భార్య గురించి గతంలో షాకింగ్ విషయం చెప్పిన చాహల్..



టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన భార్య ధనశ్రీ వర్మ నుంచి విడాకులు తీసుకున్నాడు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరిద్దరూ ఎక్కువ కాలం కలిసి జీవించలేకపోయారు. చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ మధ్య కొంత కాలం క్రితం విభేదాలు తలెత్తాయి. సోషల్ మీడియాలో ఒకర్నొకరు అన్ ఫాలో చేసుకోవడంతో వీరిద్దరూ విడిపోనున్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. పరస్పర అంగీకారంతో విడాకులు కోరుతూ వారిద్దరూ కోర్టు మెట్లెక్కారు. ముంబై బాంద్రాలోని ఫ్యామిలీ కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది చాహల్, ధనశ్రీ విడాకుల నేపథ్యంలో వీరికి సంబంధించిన పాత సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో ధనశ్రీ ఝలక్ దిక్లాజా కార్యక్రమంలో కంటెస్టెంట్‌గా పాల్గొంది. ఆ సమయంలో ధనశ్రీకి మద్దతుగా చాహల్ ఆ కార్యక్రమానికి విచ్చేశాడు. ఆ ప్రోగ్రామ్‌లో భాగంగా చాహల్, ధనశ్రీ ఓ ఫన్ గేమ్ ఆడారు. పదాలను గెస్ చేయాల్సిన ఆ గేమ్‌లో చాహల్ కొన్ని హింట్స్ ఇచ్చాడు. డైమండ్స్ పదం గురించి చెప్పే క్రమంలో.. మనం గొడవ పడినప్పుడు నువ్వు ఎక్కువగా డిమాండ్ చేసేవి ఏంటి అని అడిగాడు. అయినా ధనశ్రీ గెస్ చేయలేకపోయింది.చివరకు ప్లేకార్డ్ మీద రాసి ఉన్న డైమండ్స్ పదాన్ని చూసి.. నేను నిన్ను ఎప్పుడు వజ్రాలు అడిగాను అని ప్రశ్నించింది.

దానికి చాహల్ స్పందిస్తూ.. ఆమె చెవి రింగులను చూపించాడు. దాంతో అక్కడున్న హోస్ట్‌లతో పాటు అందరూ నవ్వుకున్నారు. విడాకుల నేపథ్యంలో చాహల్ నుంచి ధనశ్రీ రూ.60 కోట్లు భరణంగా పొందిందని వార్తలు వస్తున్నాయి. ఆ డబ్బులతోనే ధనశ్రీ ఓ బెంజ్ కారు కూడా కొనుగోలు చేసిందని బాలీవుడ్ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో గతంలో డైమండ్స్ మేటర్ తాజాగా మళ్లీ బయటకు వచ్చింది.

# భారత్ విజయంపై పాక్ మీడియా వక్రభాష్యం.. విజయానికి కారణం అదేనట..





ఆదివారం దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించి పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. ఆ పరాజయం పాకిస్తాన్ అభిమానులను కుంగదీస్తోంది. భారత్ చేతిలో ఓటమి పట్ల పాక్ ఫ్యాన్స్ రగిలిపోతున్నారు. పాక్ అభిమానులే కాదు.. ఆ దేశ మీడియా కూడా టీమిండియా విజయానికి వక్రభాష్యం చెబుతోంది. తాజాగా డిస్కవర్ పాకిస్తాన్ టీవీ ఛానెల్‌లో టీమిండియా విజయం గురించి జరిగిన చర్చ చూస్తే నవ్వాలో, ఏడవాలో అర్థం కాదు డిస్కవర్ పాకిస్తాన్ టీవీ ఛానెల్ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న వ్యక్తులు రోహిత్ సేన విజయానికి వింత వింత కారణాలు చెప్పారు. స్టేడియంలో క్షుద్రపూజలు చేసినందు వల్లే పాకిస్తాన్ ఓడిపోయిందని వింత కారణం చెప్పారు. దుబాయ్ స్టేడియంలో భారత్ 22 మంది పండితుల చేత పూజలు చేయించిందని, ఒక్కో పాక్ ఆటగాడి కోసం ఇద్దరేసి పండితులు క్షుద్రపూజలు చేశారని డిబేట్‌కు వచ్చిన ఓ వ్యక్తి విశ్లేషించాడు. వారి పూజలు పాక్ ఆటగాళ్ల ఫోకస్‌ను దెబ్బతీశాయని, ఈ పూజలు చేయించే వీలు ఉండదనే టీమిండియా ఆటగాళ్లు పాకిస్తాన్‌కు రాలేదని తేల్చేశాడు మరో ప్యానలిస్ట్ మాట్లాడుతూ.. వాళ్లు అంత అద్భుతంగా ఆడడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించాడు. పూజల వల్లే వాళ్లు అంత చక్కగా ఆడి ఉంటారని కామెంట్ చేశారు. మరో ప్యానలిస్ట్ ఇంకో అడుగు ముందుకేసి.. 2011 ప్రపంచకప్ కూడా టీమిండియాకు అలాగే దక్కిందని వ్యాఖ్యానించాడు. 2011 ప్రపంచకప్‌లో భారత్-పాక్ సెమీస్ మ్యాచ్‌కు ముందు ఏడుగురు పండితులు మొహాలీ పిచ్‌పై పూజలు చేశారని, అందుకే ఆ మ్యాచ్‌లో చేశాడు.

# కొనసాగుతున్న అప్రమత్తత.. ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..

మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయమంతా లాభాల్లో ఉన్న సూచీలు చివర్లో కిందకు దిగి వచ్చాయి. అమెరికాలో ద్రవ్యోల్బణ భయాలు, మూడో క్వార్టర్‌లో కంపెనీల ఫలితాయి, రూపాయి పతనం, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ సూచీలను భయపెడుతున్నాయి.గత కొన్ని వారాలుగా నష్టాలనే చవిచూస్తున్న మార్కెట్లు మంగళవారం కూడా అదే ధోరణిలో ప్రయాణించాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయమంతా లాభాల్లో ఉన్న సూచీలు చివర్లో కిందకు దిగి వచ్చాయి. అమెరికాలో ద్రవ్యోల్బణ భయాలు, మూడో క్వార్టర్‌లో కంపెనీల ఫలితాయి, రూపాయి పతనం, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ సూచీలను భయపెడుతున్నాయి.సోమవారం ముగింపు (74, 454)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం 14 పాయింట్ల నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి ప్రవేశించింది. ఒక దశలో 330 పాయింట్లకు పైగా లాభపడి 74, 785 దగ్గర సెన్సెక్స్ ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. చివరకు సెన్సెక్స్ 147 పాయింట్ల లాభంతో 74, 602 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 5.8 పాయింట్ల స్వల్ప నష్టంతో 22, 547 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో ఛంబల్ ఫెర్టిలైజర్స్, సన్ టీవీ నెట్‌వర్క్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎమ్ అండ్ ఎమ్ షేర్లు లాభాలను ఆర్జించాయి. డాక్టర్ లాల్ పాథ్ ల్యాబ్స్, వరుణ్ బేవరేజెస్, నేషనల్ అల్యూమినియం, కాన్ఫిన్ హోమ్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 310 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 43 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.21గా ఉంది.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హిట్-3 టీజర్ రికార్డ్.. విజయ్‌ను కొట్టేశాడు..



నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించడే కాకుండా సోషల్ మీడియాను షేక్ చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. విడుదలైన 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులు సొంతం చేసుకుంటోంది. ఈ మధ్యనే విడుదలైన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను 'హిట్ 3' బీట్ చేసింది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కింగ్‌డమ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదలైంది.ఎన్టీఆర్ చెప్పిన వాయిస్ ఓవర్‌తో మొదలైన ఈ టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న 'హిట్ 3' టీజర్ ప్రస్తుతం ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. నాని హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.

## పరిష్కారానికి ప్రయత్నించండి.. లేదంటే ఇబ్బందుల్లో పడతారు

ప్రభాస్ నటించిన 'మిస్టర్ పర్‌ఫెక్ట్' సినిమా కాపీరైట్ కేసులో నిర్మాత దిల్‌రాజు 9 దర్శకుడు దశరథ్‌కు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తాను రాసిన 'నా మనసు కోరింది నిన్నే' నవల ఆధారంగా సినిమా తీసి తన



హక్కులకు భంగం కలిగించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ముమ్మిడి శ్యామలారాణి అనే రైటర్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే! ఈ కేసులో ట్రయల్‌కోర్టులో జరుగుతున్న విచారణ ప్రక్రియపై సుప్రీంకోర్టు తాత్కాలిక స్టే విధించింది. అయితే ఈ సమస్య పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని, లేదంటే ఇబ్బందుల్లో పడతారని సోమవారం దిల్‌రాజు తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డిని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది.కాపీరైట్ చట్టం కింద విచారణ చేపట్టింది.

# తెలుగుతెరపై మహా శివుళ్ళు



మహాశివరాత్రి రోజున యావద్భారతంలో పంచాక్షరీ మంత్రం విశేషంగా వినిపిస్తూ ఉంటుంది. ఇక తెలుగునేలపై కొలువైన వేలాది శివాలయాల్లోనూ 'ఓం నమశ్శివాయ' అన్న జపం మిన్నంటుతుంది. శివరాత్రి పర్వదినం రాగానే శివతత్త్వం తో రూపొందిన పాత చిత్రాల ప్రదర్శన తప్పనిసరి. ఆ కాలంలో మహాశివుని పాత్రలో మెప్పించిన మహానటులను గుర్తు చేసుకుంటూ ఉంటారు సినీఫ్యాన్స్.తెలుగునాట దేవతా మూర్తుల పాత్రలు అనగానే చప్పున గుర్తుకు వచ్చే ఏకైక నటుడు నటరత్న యన్టీఆర్ (%చీ=%)అనే చెప్పాలి. శ్రీమహావిష్ణువు, శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల్లో తనకు తానే సాటి అనిపించుకున్న ఎన్టీఆర్ మహాశివునిగానూ నటించి అలరించారు. రామారావు తొలిసారి 'దక్షయజ్ఞం' (1962) చిత్రంలో శివునిగా నటించారు. అందులో పద్మాసనం వేసుకొని యన్టీఆర్ కూర్చున ఫొటో అప్పట్లో విశేషంగా అభిమానులను ఆకట్టుకుంది. అంతేకాదు, కొందరు ఆ చిత్రపటాన్ని ఫ్రేమ్ కట్టించి పూజలు కూడా చేశారు. ఈ నాటికీ యన్టీఆర్ 'దక్షయజ్ఞం'లో ధరించిన శివుని బొమ్మను క్యాలెండర్స్ గా వేస్తూనే ఉండడం విశేషం! ఈ సినిమా షూటింగ్ సమయంలో యన్టీఆర్ పెద్ద కుమారుడు రామకృష్ణ చనిపోయారని, అందుకే యన్టీఆర్ తరువాత శివుని పాత్ర వేయలేదని కొందరు కాకమ్మ కథలు చెబుతూ ఉంటారు. కానీ, ఆ తరువాత కేవీ రెడ్డి దర్శకత్వంలో 'ఉమా చండీ గౌరీ శంకరుల కథ' (1968)లోనూ శివుని పాత్ర ధరించారు యన్టీఆర్. ఆ సినిమా పరాజయం పాలవ్వడం వల్ల మరిన్ని కథలూ వినిపించారు కొందరు. కానీ, 'దక్షయజ్ఞం, ఉమాచండీగౌరీ శంకరుల కథ' చిత్రాలు రిపీట్ రన్స్ లోనూ అలరించడం విశేషం! అప్పట్లో శివరాత్రి వస్తే చాలు జాగారణ ఆటలు అంటూ సెకండ్ షోస్ అయిన తరువాత పాత చిత్రాలను తెచ్చి ప్రదర్శించేవారు. ఆ ప్రదర్శనలో 'దక్షయజ్ఞం, ఉమాచండీగౌరీ శంకరుల కథ' చిత్రాలు చాలా ఊళ్ళలో ప్రదర్శితమయ్యేవి. యన్టీఆర్ కంటే ముందు తెలుగు చిత్రసీమలో అందాలనటుడు అనిపించుకున్న సిహెచ్. నారాయణరావు 'గంగాగౌరీ సంవాదం' (1958)లో శివునిగా నటించారు.

# 'శివ శివ శంకరా' మార్మోగిపోతోంది




మంచు విష్ణు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ విరామ సమయంలో వారు స్వామివారిని దర్శించుకొని హుండీలో కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం మంచి విజయం సాధించాలని స్వామివారిని వేడుకున్నట్లు విష్ణు తెలిపారు. ఈ సినిమా నుంచి వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉందాని చిత్ర బృందం చెబుతోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది.విష్ణు మంచు మాట్లాడుతూ.. 'శివా శివా శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు.ఇందులో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తుండగా.. రుద్రుడిగా ప్రభాస్, మహా శివుడిగా అక్షయ్ కుమార్ కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

# హెల్దీ ఇండియా కోసం, చిరు, రజనినీ నామినేట్ చేసిన మోహన్ లాల్



దేశంలో ఊబకాయంసమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఒబెసిటీ సమస్య గురించి ప్రధారి మోదీ ఆదివారం 'మన్ కీ బాత్'లో ప్రస్తావించారు. "2022లో ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇచ్చిన గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. ప్రతీ ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది చాలా ఆందోళనకర అంశం. దీన్ని అధిగమించేందుకు మనమంతా కృషి చేయాలి. అది మన బాధ్యత. తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేర తగ్గించుకోవాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలంటూ పది మంది ప్రముఖులను మోదీ నామినేట్ చేశారు. వారిలో అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ పేరు ఉండడంతో తాజాగా ఆయన స్పందించారు. తన పేరును నామినేట్ చేసినందుకు మోదీకి ధన్యవాదాలుతెలిపారు. ఈ మేరకు పోస్ట్ పెట్టారు. హెల్దీ ఇండియాను నిర్మిద్దామంటూ.. మోహన్‌లాల్ కూడా 10 మంది సినీ ప్రముఖులను నామినేట్ చేశారు."ఒబెసిటీపై పోరాట ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నందుకు ధన్యవాదాలు మోదీజీ. ఇలాంటి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని రూపొందించగలం. నూనె వినియోగాన్ని తగ్గించడం వల్ల మార్పు రావొచ్చు. ఈ మిషన్‌లో చేతులు కలిపేందుకు నేనూ 10 మందిని నామినేట్ చేస్తున్నా. కలిసికట్టుగా ఉందాం.. ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మిద్దాం" అంటూ హీరోలు చిరంజీవి రజనీకాంత్ మమ్ముట్టి దుల్కర్ సల్మాన్, ఉన్ని ముకుందన్, టొవినో థామస్, హీరోయిన్‌లు మంజు వారియర్, కల్యాణి ప్రియదర్శన్, దర్శకుడు రవి, ప్రియదర్శన్‌లను కూడా మోహన్‌లాల్ నామినేట్ చేశారు.

# పొట్టచెక్కలు అయ్యేలా నవ్వించడానికి



'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోమవారం ఈ సినిమా టీజర్ విడుదలైంది. ఓ వేడుకకు సంబంధించి.. దర్శకులు వెంకీ అట్లూరి(1116), అనుదీప్ కేవీ(516), నిర్మాత నాగవంశీ(116) పేర్లతో కూడిన చదివింపులతో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా ఉంది. నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్ తో స్పష్టమైంది. దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు.

# అదే నిజం అయితే ఇంకా పెద్ద హిట్టే



:'సంక్రాంతికి వస్తున్నాం'చిత్రంతో ఈ సంక్రాంతికి వచ్చి అలరించారు వెంకటేశ్. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది చిత్రంతో ఈ సంక్రాంతికి వచ్చి అలరించారు వెంకటేశ్. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ ఓటీటీ హక్కులను జీ5 కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రం జీ5లో ప్రసారం కానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. థియేటర్‌లో ఈ సినిమా నిడివి కారణంగా కొన్ని కామెడీ సన్నివేశాలను అనిల్ రావిపూడి తొలగించారట. తాజాగా ఓటీటీ వెర్షన్‌లో ఆ సన్నివేశాలన్నిటినీ యాడ్ చేయాలని భావిస్తున్నారని తెలిసింది. మార్చి 1న ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం అవుతోంది.ఫ్లాష్‌బ్యాక్‌లో మీనాక్షి చౌదరి, వెంకటేశ్‌ల మధ్య కొన్ని కామెడీ సీన్స్‌ను యాడ్ చేయనున్నారు. ఈ సీన్స్ సినిమాకు మరింత బలాన్నిస్తాయని టీమ్ భావిస్తోంది. అలాగే మీనాక్షి చౌదరి చెప్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861